## నృసింహాలయాన్ని దర్శించుకున్న కరీంనగర్ జిల్లా కలెక్టర్



16లో...


# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

సోమవారం 24, ఏప్రిల్ 2023 | 16 పేజీలు


## మామిడి రైతుల కంట

# కన్నీరు

- చేతికొచ్చిన మామిడి కాయలు నేల పాలు
- వడగళ్ల వానతో జిల్లాలో 10 వేల ఎకరాల్లో పంట నష్టం
- ఈ ఏడాది తక్కువగానే మామిడి కాత
- రెండు సార్లు అకాల వర్షంతో 15 వేల ఎకరాల్లో మామిడి పంట నష్టం
- ప్రభుత్వం ఆదుకోవాలని మామిడి రైతులు వేడుకోలు



2 లో..

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఎండనకా వాననకా, అరుగాలం శ్రమిస్తున్న మామిడి రైతాంగానికి అకాల వర్షాలతో మామిడి కాయలు నేల రాలడంతో రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. జగిత్యాల జిల్లాలో మామిడి పంట 35 వేల ఎకరాలలో మామిడి తోటలు ఉన్నాయి. గతంలో వాతావరణ పరిస్థితుల కారణంగా, మంగు రావడంతో మామిడి పూత, కాత రాలగా కొంత మామిడి కాత నిలిచింది.



## రైతులు అధైర్యపడవద్దు కేసీఆర్ అండగా ఉంటారు

2లో...

- పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది
- మంత్రి గంగుల కమలాకర్

**కరీంనగర్ ప్రభాతవార్త:** అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు.





## స్ట్రాంగ్ రూం తాళం తెరిచిన

# అధికారులు

### స్ట్రాంగ్ రూంలో 4 బాక్స్‌లకు మాత్రమే తాళాలు

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** ఎన్నికల ఫలితాలలో అవకతవకలు జరిగాయని 2018 ధర్మపురి నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి వడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంత్రి కొప్పుల ఈశ్వర్ పై కోర్టులో కేసు వేసిన విషయం అందరికి తెలిసిందే. కాగా స్ట్రాంగ్ రూం తాళంచెవిలు లేక పోవడంతో మల్లి లక్ష్మణ్ కుమార్ కోర్టుకు వెళ్లగా తాళాలు పగుల గోట్టాలని ఆదేశించింది. దీంతో ఆదివారం కేంద్ర ఎన్నికల అధికారి జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష స్ట్రాంగ్ రూం తాళాలు పగులగొట్టి లోనికి వెళ్లగా అందులో 20 బాక్స్‌లలో 4 బాక్స్ లకే తాళాలు ఉన్నాయి.

2లో...

## 38 వ రోజు జోరుగా సాగిన సీఎల్పీ నేత

# భట్టి పాదయాత్ర

- ప్రజా సమస్యలు తెలుసుకుంటూ... ప్రజల విజ్ఞప్తుల స్వీకరిస్తున్న భట్టి పాదయాత్ర
- జమ్మికుంట మండలం నుంచి కమలాపూర్‌లోకి ప్రవేశించిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర
- భట్టి విక్రమార్క పాదయాత్రకు సంఘీభావం తెలిపిన మాజీ ఎంపిలు
- దారి పొడవున ధాన్యం చూపిస్తు విలపించిన అన్నదాతలు ఓదార్చిన భట్టి



8వ పేజీలో...

**జమ్మికుంట, ప్రభాత వార్త:** తెలంగాణలో ప్రజా ప్రభుత్వం తీసుకురావడానికి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 38వ రోజు జమ్మికుంట మండలంలో జోరుగా సాగింది.

## వకీలుపల్లి గని, ఓసిపి 3 గనిని సందర్శించిన కలెక్టర్



2లో...

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త :** సింగరేణి వకీలుపల్లి గనిని, ఓసిపి 3ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ ఆదివారం సందర్శించారు. ముందుగా కలెక్టర్ మ్యాన్ రైడింగ్ విధానం, బొగ్గు ఉత్పత్తి చేసే విధానంపై గని ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం మ్యాన్ రైడింగ్ ద్వారా గనిలోనికి దిగి పని స్థలాలను పరిశీలించారు.

# మామిడి రైతుల కంట కన్నీరు

మొదటి పేజీ తురువాయి..

పంట జగిత్యాల జిల్లాలో 50 శాతం వరకు వాతవరణ పరిస్థితుల కారణంగా రాకపోవడంతో కొద్దిగా వచ్చిన పంటకు వడగళ్ల వానతో గత నెలలో సుమారు 4 వేల ఎకరాలలో పంటనష్టం జరిగింది. కగా శుక్రవారం నుండి కురుస్తున్న వడగాల్పులు వర్షాల కారణంగా జిల్లాలో 9402 ఎకరాలలో మామిడి పంట నష్టం జరిగింది. చేతికచ్చిన మామిడి కాయలు నేల రాలడంతో రైతులు మామిడి తోటలు గుత్తపట్టిన గుత్తేదారులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. కాగా జగిత్యాల జిల్లాలో 35 వేల ఎకరాలలో మామిడి తోటలు సాగు చేయగా మొదటి గాలి వానకు, 4వేల ఎకరాలు, రెండు రోజుల నుండి కురుస్తున్న వానకు వడగాల్పులకు సుమారు 11 వేల ఎకరాలలో మామిడి కాయలు నేల రాలగా సుమారు 15 వేల ఎకరాలలో మామిడి పంట నష్టం ఈ సంవత్సరం ఇప్పటి వరకు జరగడంతో రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. జిల్లాలో మామిటి పంట మొదటి సారి నష్టం.. అకాల వర్షాలతో జిల్లాలో మామిడి పంట ఎక్కువగా నేల రాలింది. మెడిపల్లి 328 ఎకరాలలో , మల్యాల 254, కథలాపూర్ 156,కోరుట్ల 140, మోడిమ్యాల 98, మల్లాపూర్ 86, జగిత్యాల రూరల్ 600, రాయికల్ 1000, సారంగాపూర్ 300. బీర్పూర్ 150, ధర్మపురి 180, బుగ్గారం 132, పెగడపల్లి 456, వెల్కటూర్ 742, గొల్లపల్లి 374, ఎండపల్లి 110, మొత్తం 4606 ఎకరాలలో మామిడి పంట నేల రాలింది. రెండవ సారి వడగళ్లతో జిల్లాలో మామిడి పంట నష్టం.. మూడు రోజుల నుండి అకాల వడగాల్పులు, అకాల వర్షాలతో జిల్లాలో మామిడి పంట ఎక్కువగా నేల రాలింది. మెడిపల్లి 1505, ఎకరాలలో , మల్యాల 1071,కొరుట్ల 1341, మెట్‌పల్లి 371,ఇబ్రహింపట్నం 150, కొడిమ్యాల 15, మల్లాపూర్ 1002, జగిత్యాల రూరల్ 866, జగిత్యాల అర్బన్ 29, రాయికల్ 2899, సారంగాపూర్ 74. బీర్పూర్ 78, ధర్మపురి 114, బుగ్గారం 142, పెగడపల్లి 170, వెల్కటూర్ 240, గొల్లపల్లి 366, ఎండపల్లి 72, మొత్తం 9402చ కరాలలో మమాడి పంటనేల రాలగా మరో ఈ రెండు రోజుటటో మరో 1 వెయ్యి పైనే ఎకరాలలో మామిడి కాయలు నేల రాలాయి.కాగా ఈ సంవత్సంర మామిడి కాత తగ్గువగా ఉండడంతో ఈ సంవత్సంర రెండు సార్లు మామిడి పంట నష్టం జరుగగ మూడు రోజుల కింద గాలి వణతో ఎక్కువంగా మామిడి కాయలు



నేలరాలగా రైతులు మామిడి కాయలను విక్రయాలకు తీసుకెల్లగా సగం రేటుకే కోనుగోలు చేయడంతో తీవ్రంగా నష్టపోయామని అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన ప్రభుత్వం వడగళ్ల వాణతో నష్ట పోయిన మామిడి రైతులను అదుకోవాలని కోరుతున్నారు.



### మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### బోనగిరి నరేష్,రైతు జగిత్యాల



ఈ సంవత్సరం మామిడి తోటలకు మంగు, మంచు తదితర వాతవరణ పరిస్థితులలో మామిడి కాత సక్రమంగా రాలేదు. దీనికి తోడు మార్చి మాసంలో అకాల వర్షంతో మామిడి కాయలు నేల రాలాయి. ఉన్నకొద్ది కాయలు మచ్చలు ఉండడం గుత్తే దారులు తోటలను గుత్త పట్టక పోవడం తక్కువ రేటుకే తోటలను గుత్త పట్టడం, అలాగే మూడు రోజుల నుండి గాలి దుమారం, వర్షాలు కురువడంతో ఉన్న కొద్ది పాటి మామిడి కాయలు నేల రాలడంతో మామిడి కాయలు పగిలి మార్కెట్‌లో రేటు పెట్టడంలేదు.దీంతో ఈ సంవత్సరం మామిడి రైతులకు మామిడి తోటలపై పెట్టిన పెట్టుబడి వచ్చే పరిస్థితి లేదు. కావున ప్రభుత్వం మామిడి రైతులను అదుకొవాలని కోరుతున్నాను.

### ప్రభుత్వం ఫసల్ భీమా అందజేయాలి..

### మామి కాయ కిలోకు 5 రూపాయలు మాత్రమే ఇస్తున్నారు.

### 2.ఎనుగు ముత్యం రెడ్డి,సింగిల్ విండో ఛైర్మన్,భూపతిపూర్



మామిడి కాత మంగుతో సక్రమంగా కాయలేదు అలాగే ఈ సంవత్సరం రెండు సార్లు గాలి దుమారంతో తీవ్రంగా మామిడి నేలమట్టం అయ్యింది. కింద పడ్డ కాయకు కిలోకు 5 రూపాయలు మాత్రమే రేటు పెడుతున్నారు. గతంలో ఫసల్ భీమా ఉండడంతో పంట నష్ట పరిహారం వచ్చేది. ఈ రెండు సంవత్సరాల నుండి పంట నష్ట పోతే నష్ట పరిహారం రావడం లేదు. ప్రభుత్వం ఫసల్ భీమాతో పంట నష్ట పరిహారం అందజేయాలి. మామిడి రైతులు ఈ సంవత్సరం ఈ అకాల వర్షాలతో తీవ్రంగా నష్ట పోయినారు. ప్రభుత్వం వెంటనే మామిడి రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను.

# రైతులు అధైర్యపడవద్దు, కేసీఆర్ అండగా ఉంటారు

మొదటి పేజీ తురువాయి..

ప్రకృతి వైపరీత్యం చూపుతుందేమో కానీ సీఎం కేసీఆర్ ప్రభుత్వం నిరంతరం రైతుల పక్షానే నిలబడుతుందని తెలిపారు. కరీంనగర్ జిల్లాలో శనివారం కురిసిన రాళ్ల వాన, అకాల వర్షాలతో గత చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పంట నష్టం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో అకాల వర్షాలతో పంట నష్టం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశంతో అకాల వర్షాలతో పంట నష్టం జరిగిన జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఆదివారం స్థానిక యంత్రాంగంతో క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించి రైతులకు పూర్తి భరోసా కల్పించారు. నష్టాన్ని అంచనా వేసి ఆదుకోవడంలో తెలంగాణ ప్రభుత్వం ఖచ్చితంగా రైతుకు అండగా ఉంటామన్నారు. ప్రకృతి సహకరించకపోయినా కేసీఆర్ సహకరిస్తారని, రైతులు అధైర్య పడొద్దని, నిరాశపడకూడదని, మొత్తం ప్రభుత్వ యంత్రాంగం అందుబాటులో ఉంటుందన్నారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్, జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.



# సెల్‌ఫోన్ పోయిందా... ఇలా చేయండి

## వరంగల్ పోలీస్ కమీషనర్ ఏ.వి.రంగనాథ్

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

సెల్ఫోన్ పోయిందా... అయితే టెన్షన్ పడకండి... వెంటనే సీఈఐఆర్ లాగిన్ అయి కొన్ని వివరాలు నమోదు చేసుకుంటే తొందర్లోనే ఫోన్ ఎక్కడుందో కనిపెట్టోచ్చని వరంగల్ పోలీస్ కమీషనర్ ప్రజలకు భరోసా కల్పిస్తూ ఆదివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుత రోజుల్లో చిన్నవాళ్ల నుంచి వృద్దుల వరకు ప్రతి ఒక్కరి జీవితంలో సెల్ఫోన్ ఒక భాగమైపోయింది. ఒక్కోసారి ఫోన్ కనిపించక పోయినా... ఎక్కడైనా పోగొట్టుకున్నా ఎవరైనా దొంగిలించినా ఆ బాద వర్ణనాతీతం ఈ సమస్యను అధిగమించేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక వెబ్ సైట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. అదే సీఈఐఆర్(సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటి రిజిస్టర్) సెల్ఫోన్ పోయిన వెంటనే సీఆఐఆర్ వైబ్సైట్‌లో పూర్తి వివరాలు నమోదు చేస్తే వీలైనంతన తొందరగా దొరికే అవకాశం ఎక్కువగా ఉంటుంది. పోలీస్ కమీషనర్ తెలిపారు.



# స్ట్రాంగ్ రూం తాళం తెరిచిన అధికారులు

మొదటి పేజీ తురువాయి..





మిగత వాటికి లేవు. మిగత బాక్స్‌లవి తాళాలు పగుల గోట్టి రికార్డులు పరిశీలిస్తున్నారు. ఈ పక్రియ రాత్రి వరకు పూర్తి కాలేదు. ప్రభుత్వం ఎన్ని తప్పులు చేసిన న్యాయస్థానాల మీద నాకు నమ్మకం ఉన్నదని వడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

## వకీలుపల్లి గని, ఓసిపి 3 గనిని

# సందర్శించిన కలెక్టర్

మొదటి పేజీ తురువాయి..



అలాగే ఓసిపి 3 వ్యూపాయింట్ ద్వారా ఉపరితల గనిలోని బొగ్గు ఉత్పత్తిని పరిశీలించారు. గని విశేషాలను వకీలపల్లి ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి వారికి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర విద్యుత్ వినియోగానికి అవసరమైన బొగ్గు ఉత్పత్తిని సాధిస్తున్న ఉద్యోగులను ఈ సందర్భంగా వారు అభినందించారు. వారి వెంట గని మెనేజర్ రవి కిరణ్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్ తదితరులున్నారు.

# రమణీయం రామప్ప శిల్పాకళా సంపద

### సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్, ఆర్అండ్‌బీ డీ.ఇ.గౌస్ మహ్మద్

### రామప్పను సందర్శించిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా కుటుంబ సభ్యులు

వెంకటాపూర్(రామప్ప)ప్రభాతవార్త:

ప్రపంచంలోనే అబ్బురపరిచే చారిత్రాత్మక కట్టడం రామప్పని, ఇక్కడి శిల్పకళా సంపద మనోహరమని ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్, పరకాల ఆర్ అండ్ బీ ఇ. గౌస్ మహ్మద్ అన్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రామప్ప దేవాలయాన్ని సబ్ రిజిస్ట్రార్ తస్లీమా తన అన్నయ్య పరకాల ఆర్ అండ్ బీ డి.ఈ.గౌస్ మహ్మద్, కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం సందర్శించారు. ముందుగా వారిని ఆలయ సిబ్బంది సన్మానించారు. అనంతరం గైడ్ విజయ్ వారికి రామప్ప విశిష్టతను వివరించారు. అనంతరం సబ్ రిజిస్ట్రార్ తస్లీమా, డి.ఈ.గౌస్ మాట్లాడుతూ.. శిల్పకలా నైపుణ్యాన్ని భావితరాలకు అందించే రామప్ప దేవాలయ ఎంతో గొప్పదని, ప్రపంచంలో ఎక్కడలేని విధంగా దేవాలయానికి రామప్ప అని శిల్పి పేరు పెట్టడం ఈ ఆలయ విశిష్టతకు నిదర్శనమని తస్లీమా, గౌస్ అన్నారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి రామప్ప సరస్సులో బోటింగ్ చేస్తూ సరదాగా గడిపారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**-- కల్వకుంట్ల శోభన - చంద్రశేఖర్ రావు 54వ పెళ్ళి రోజు వేడుకలు**

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని గూడెం గ్రామంలో రైతుబంధు మండల కో ఆర్డినేటర్ కావేటి రాజు యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం కల్వకుంట్ల శోభన చంద్రశేఖర్ రావుల 54 వ పెళ్ళి రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ.... రాష్ట్ర సిఎం కేసీఆర్ కలకాలం నిండు నూరేళ్ళు అష్టఐశ్వర్యాలతో నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని కుల దైవమైన ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆశీస్సులతో ఉన్నత పదవులు అధిరోహించాలని, వారి సేవలు రాష్ట్రానికి కాదు దేశానికే సేవ చేసే భాగ్యం కలగాలని కోరారు. అనంతరం గూడెం, రూపు నారాయణ పేట గ్రామాలలో కేడిసిఎంఎస్ ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పిఏసిఎస్ చైర్మన్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డితో కలిసి రైతుబంధు సమితి మండల కో ఆర్డినేటర్ కావేటి రాజు యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పోత్కపల్లి, మడక, కనగర్తి గ్రామాలలో రైతులు దళారులను నమ్మి ఎక్కువ ధర వస్తుందని ఆశపడి ప్రైవేటు వ్యక్తులకు ధాన్యం విక్రయించారని, ముందు పోయిన రెండు మూడు లారీలకు వాళ్ళు డబ్బులు ఇచ్చి మిగతావన్ని డబ్బులు ఎగ్గొట్టే ప్రయత్నం చేశారు. ఆ సీజన్లో వారిపై పోలీస్ కేసులు కూడా పెట్టడం జరిగింది. కావున రైతులు వీటి విషయాన్ని గమనించి మండలంలోని కేడిసిఎంఎస్ ఐకెపి, పిఏసిఎస్ కొనుగోలు కేంద్రాల ద్వారా మాత్రమే ప్రభుత్వం కల్పించినటువంటి మద్దతు ధర పొందాలని



వారన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి 2060, కామన్ ధాన్యానికి 2040 రూపాయలు గా తెలిపారు. రైతు ధాన్యం తూకం వేసిన వెంటనే బ్యాంక్ బుక్ జిరాక్స్ ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు అంకం రమేష్, గోవిందుల ఎల్లస్వామి, ఎంపిటిసిలు జీల తిరుపతి, శారద సంపత్, రాజయ్య, రమేష్, టిఆర్ఎస్ శ్రీను, సంపత్, సమ్మిరెడ్డి, ఆగయ్య, శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.




## మృతుల కుటుంబాలకు చల్లా పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.



రామగుండం కమీషనరేట్ పరిధిలో హెడ్ కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్న ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన దుబాసి రమేష్ తండ్రి రాజమల్లు అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబాని ఆదివారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం పిఎసిఎస్ చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని, మృతుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్త పరిచారు. అలాగే అదే గ్రామానికి చెందిన కుక్కల రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట ఉప సర్పంచ్ మద్దెల దివాకర్, మాజీ సర్పంచ్ దుబాసి శ్రీనివాస్, సట్ల సతీష్, మహేష్, ఉమాశంకర్, తాండ్ర మధూకర్, బందెల మల్లయ్య తదితరులున్నారు.

## భర్తతో గొడవ పడి పసికందుతో కొండగట్టుకు వచ్చిన మహిళ....!!

**-- ఉప్పల్లో మిస్సింగ్ కేసు.... గాలిస్తున్న భర్త**

**-- ఏఎస్ఐ శ్రీనివాస్ చొరవతో పరిష్కారం**

మల్యాల, ప్రభాత వార్త:




హైదరాబాద్ బోడుప్పల్ లో కూలి పనిచేసుకుంటూ ఉంటున్న ఓ మహిళ తన భర్తతో గొడవ పడి తన ఏడు నెలల బాబును తీసుకుని ఇంట్లో చెప్ప పెట్టకుండా ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంకు చేరింది. అయితే రాత్రివేళలో ఆలయంలో తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఆవరణలోని షెడ్లో అనుమానస్పందంగా కనిపిస్తున్న ఓ మహిళ ను అక్కడ విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ విచారించారు. నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలం చెన్నంపల్లి గ్రామానికి చెందిన కావాలి కృష్ణవేణి అనే మహిళ తన ఏడు నెలల బాబుతో నాలుగు రోజుల క్రితం కొండగట్టుకు వచ్చినట్లు తెలిపింది. అయితే తన భర్త బాలరాజుతో గొడవ పడి వచ్చినట్లు తెలపగా ప్రస్తుతం హైదరాబాద్ బోడుప్పల్ ప్రాంతంలో మేస్త్రీ పనిచేస్తూ జీవిస్తున్న బాలరాజు గురించి బోడుప్పల్ పోలీసులకు మల్యాల ఏఎస్ఐ శ్రీనివాస్ వెంటనే సమాచారం అందించారు.దీంతో బోడుప్పల్ పోలీసులు కూడా స్పందించి సదరు మహిళ బాబుపై మిస్సింగ్ కేసు నమోదు అయినట్లు స్పష్టం చేశారు. భర్తతో పాటు కుటుంబ సభ్యులు గాలిస్తున్నారని తెలిపారు. ఈ మేరకు అక్కడి సిఐ, ఎస్ఐ ఆదేశాలతో ఆదివారం రోజు కృష్ణవేణి మేనమామ మనీష్ ను కొండగట్టుకు పంపించగా పూర్తి వివరాలు నమోదు చేసుకుని కౌన్సిలింగ్ నిర్వహించి వారికి అప్పగించినట్లు ఏఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

## ప్రజా చైతన్య యాత్రను జయప్రదం చేయండి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఈ నెల 16వ తేదీన ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలో ప్రారంభమయ్యే ప్రజా చైతన్య యాత్రను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం పిలుపునిచ్చారు. ఈ మేరకు పెద్దపల్లిలో ఆదివారం యాత్రకు సంబంధించిన పోస్టర్ను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపికి హఠావో దేశ్కి బచావో సిపిఐ గడప గడపకు ప్రజల వద్దకు అనే నినాదంతో జాతీయ పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ యాత్ర జరుగుతుందని తెలిపారు. ఈ యాత్ర ఈ నెల 26న ధర్మారంలో కి చేరుకొని 2గంటలకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. యాత్రకు నాయకత్వం వహిస్తున్న సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు పాల్గొంటారని తెలిపారు. బహిరంగ సభను ప్రజలు, కార్మికులు పాల్గొని పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు పెరుక సతీష్, చంద్రగిరి ఉదయ్, బాలసాని లెనిన్, ఈదునూరి ప్రేమ్ కుమార్, బద్దుల రమేష్, పూసల రమేష్, ఓదెలు, బండారి సదానందం, కె.శంకర్ తదితరులున్నారు.

## పీపుల్స్ మార్చ్‌లో పాల్గొన్న వీణవంక మండల కాంగ్రెస్ నాయకులు

వీణవంక, ప్రభాత వార్త:



పీపుల్స్ మార్చ్లో భాగంగా సీఎల్పీ నాయకులు భట్టి విక్రమార్క, మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, నియోజకవర్గ ఇంచార్జ్ బల్మూరి వెంకట్ ఆదివారం జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామం నుండి అంకుషాపూర్, బీంపెల్లి, ఉప్పల్, కమలాపూర్ వరకు సాగిన యాత్రలో వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు సాహెబ్ హుస్సేన్ తో పాటు మండల నాయకులు చదువు జైపాల్ రెడ్డి, ఈదునూరి పైడి కుమార్, వడ్డేపల్లి కొమురయ్య, చింతల హరీష్ రెడ్డి, సుకాశి యాదగిరి, బండి మహేష్, మండల అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సెలర్ కుటుంబానికి పరామర్శ

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి పట్టణానికి చెందిన మున్సిపల్ కౌన్సెలర్ రాజం మహంత కృష్ణ యాదవ్ తండ్రి రాజం ఓదెలు యాదవ్ ఇటీవల మరణించారు. ఈ మేరకు భారత జాగృతి పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పెంట రాజేష్ కౌన్సెలర్ రాజం మహంతను, ఆయన కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు. ముందు మృతుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్త పరిచారు. ఆయన వెంట రాజు యాదవ్, కొత్త సాయి తదితరులున్నారు.

## వడగళ్ళ వానతో వరి, మొక్కజొన్న పంటలకు అపార నష్టం

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలంలోని ఇప్పలపల్లి, మామిడాలపల్లి, రామకృష్ణపూర్, పోతిరెడ్డిపల్లి, హిమ్మత్ నగర్ తదితర గ్రామాల్లో శనివారం కురిసిన గాలితో పాటు వడగళ్ళ వాన కురవడంతో వరి పంట, మొక్కజొన్న పంటలకు అపార నష్టం జరిగింది. వెంటనే అధికారులు సర్వే నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని, లేనట్లయితే ఆత్మహత్యలే శరణ్యమని రైతులు అంటున్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

**-- ఎమ్మెల్యే రసమయి బాలకిషన్**

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



తిమ్మాపూర్ మండలంలోని రేణికుంట, కొత్తపల్లి, నుస్తులా పూర్, మక్తపల్లి, నల్గొండ, బాలయ్యపల్లి, పర్లపల్లి, మొగిలి పాలెం గ్రామాల్లో ఆదివారం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరను ఏ గ్రేడ్ కు 2060, బి గ్రేడ్ కు 2040 కల్పించిందని అన్నారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎంపిపికి ఘన సన్మానం చేసిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



ఇటీవలే కేంద్ర ప్రభుత్వం చే నానాజీ దేశ్ముఖ్ సర్వోత్తం పంచాయతీ సతత్ వికాస్ పుర స్కార్లో భాగంగా కేంద్ర మంత్రిచే జాతీయ ఉత్తమ మండలంగా అవార్డును న్యూఢిల్లీలో తిమ్మాపూర్ మండలం ఎంపిపి కేతిరెడ్డి వనిత దేవేందర్ రెడ్డి అందుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం తిమ్మాపూర్ మండల అధ్యక్షురాలు కేతిరెడ్డి వనిత దేవేందర్ రెడ్డి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు పారునంది జలపతి ఆధ్వర్యంలో ఎంపిపి కేతిరెడ్డి వనిత దేవేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సంపత్, బాబు, వంశీ, మురళి, సంపత్, అశోక్, రవన్న, రమేష్, నంద కిషోర్, అజయ్, సాగర్, అంజి, మల్లేష్, ప్రభాకర్, సంపత్, సంతోష్, సునీల్, అజయ్, అశోక్, కనుకయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట

**- కొనుగోలు కేంద్రాల ప్రారంభం -**

**ఎంపిపి రాచకొండ లక్ష్మి**

ముత్తారం (కమాన్‌పూర్), ప్రభాతవార్త.



రైతు సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని కమాన్‌పూర్ ఎంపిపి రాచకొండ లక్ష్మి అన్నారు. కమాన్‌పూర్ మండలంలోని గొల్లపల్లి, గుండారం, సిద్ధిపల్లి, జూలపల్లి గ్రామాల్లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం కమాన్‌పూర్ సింగల్ వదిండో చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి రాజలింగుతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తరువాత సిఎం కెసిఆర్ రాష్ట్రంలో వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి సారించారని, దేశంలో మరేతర రాష్ట్రంలో లేని విధంగా రైతులకు అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నారని, రైతును రాజుగా చూడాలన్నదే సిఎం కెసిఆర్ లక్ష్యమని తెలిపారు. రైతులు పండించిన ధాన్యంను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ చిందం తిరుపతి, ఎఎంసి వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మిమల్లు, సర్పంచ్‌లు శీలారపు అనిత, ఆకుల ఓదెలు, తాటికొండ శంకర్, బొల్లపల్లి శంకర్ గౌడ్, ఎంపిటిసిలు కోలేటి చంద్రశేఖర్, బోనాల వెంకటస్వామి, ఉప సర్పంచ్‌లు రాచకొండ చంద్రమౌళి, జాబు సతీష్, పొలుదాసరి సాయికుమార్, బొజ్జ రాజాసాగర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్ రెడ్డి తదితరులున్నారు.

## కోరుట్ల వార్త

## రక్తదానం చేసిన సబ్ ఇంజనీర్

కోరుట్ల, ప్రభాతవార్త




మెట్‌పల్లి పట్టణంలోని అన్నమయ్య ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రాధ అనే మహిళకు శస్త్ర చికిత్స నిమిత్తం అరుదైన రక్తనమూనా గ్రూప్ ఓ-నెగిటివ్ రక్తం అవసరమైంది. ఈ గ్రూప్ రక్తదాత కొరకు ఫ్రెండ్స్ వెల్ఫేర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఉదయ్‌కుమార్‌కు సమాచారం అందించారు. స్పందించిన ఆయన భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలో విద్యుత్ శాఖలో సబ్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్న కోరుట్లకు చెందిన ఎక్కల్‌దేవి హరిప్రసాద్‌కు విషయం తెలుపగా, ఆ మహిళకు రక్తదానం చేసి ప్రాణాలను రక్షించాలనే కర్తవ్యంతో బ్లడ్ బా ్యంక్‌కు వెళ్లి రక్తదానం చేసి ఆదుకున్నారు. అత్యవసర సమయంలో రక్తదానం చేసిన సబ్ ఇంజనీర్ హరిప్రసాద్‌ను బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, ట్రస్టు సభ్యులు,యువజన సంఘాల సభ్యులు, రోగి బంధువులు, ఆస్పత్రి వైద్యులు అభినందించారు.

## మజీద్ నూతన కమిటీ నియామకం

కథలాపూర్, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని మజీద్ నూతన కమిటీ నియామకం ఆదివారం చేపట్టారు. వీరిలో అధ్యక్షునిగా ఎస్‌కే.మొయిన్, ఉపాధ్యక్షులుగా మజీద్, కార్యదర్శిగా అర్షద్, ఎండి.ఫర్హాన్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ అధ్యక్షుడు మొయిన్ మాట్లాడుతూ సంఘ పటిష్టతకు, ముస్లీం సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. తన నియమాకానికి సహకరించిన ప్రతి ఒక్కరి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎండి.రఫీ, కోఆప్షన్ సభ్యులు రఫీ, ఇస్మాయిల్,ఇసాక్, హైదర్‌బాబు, సుల్తాన్, నహీద్, మహబూబ్, వసీం, చాంద్‌లు పాల్గొన్నారు.

## భారతీయ సంఘం నూతన నియామకం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

పట్టణంలోని కాల్వగడ్డ ప్రాంతంలోని భారతీయ సంఘం నూతన కమిటీ నియమాకం సంఘ పెద్దల సమక్షంలో జరిగింది. సంఘ గౌరవాధ్యక్షునిగా ఎంబేరి సత్యనారాయణ, జక్కుల భూమానందం, అధ్యక్షునిగా పిట్ట పరాందాం, ఉపాధ్యక్షులుగా సంకు అంబరీష్, లుక్క విరాజ్, ప్రధాన కార్యదర్శిగా ఎంబేరి సత్యనారాయణ, సహాయ కార్యదర్శిగా లుక్క విశాల్, ఎంబేరి ఆనంద్, ఎడెల్లి ఈశ్వర్, కోశాధికారిగా ఎక్కల్‌దేవి గోపాల్, నడిమట్ల రాజేశంలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## పాలీసెట్ పరీక్షకు ఈ నెల 24వరకు తుది గడువు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొనుటకు ఈ నెల 24వ తేది వరకు, అపరాధ రుసుం రూ. 100తో ఈ నెల 25వరకు తుది గడువు ముగుస్తుందని ప్రిన్సిపాల్ ఎ.రామప్రసాద్ తెలిపారు. పాలిటెక్నిక్‌లో మెకానికల్, సివిల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ వంటి కోర్సులు కలవని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## గ్రూప్ తగాదాలతో పార్టీ ప్రతిష్టను దిగజార్చవద్దు

**- టిపిసిసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ భూషణవేన రమేష్ గౌడ్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



గ్రూప్ తగాదాలతో పార్టీ ప్రతిష్టను దిగజార్చవద్దని టిపిసిసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ భూషణవేన రమేష్ గౌడ్ అన్నారు. ఆదివారం ఎన్ఎస్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడిన వారికే టికెట్ గతంలో వివిధ పార్టీల నుంచి వచ్చిన వారిని అక్కున చేర్చుకొని వారికి సముచిత స్థానం కల్పించిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. అలాంటి పార్టీని ఇలాంటి తగాదాలతో ప్రతిష్టను తీయవద్దని అన్నారు. గతంలో జిల్లా, మండలంలో కాంగ్రెస్ పార్టీ పక్షాన ఎలాంటి కార్యక్రమాలైనా చేపట్టే ముందు సీనియర్ నాయకులను సంప్రదించి వారి సూచన మేరకే నడుచుకుంటూ పార్టీ ప్రతిష్టకు భంగం కలగకుండా కార్యక్రమాలు చేపట్టే వారమని తెలిపారు. ఇటీవల సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క పెద్దపల్లి నియోజక వర్గంలో చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో పార్టీ ప్రతిష్టను అబాసు పాలు చేసే విధంగా వ్యవహరించిన ఇద్దరు నేతల శైలిని తప్పుబట్టారు. పార్టీ ఇచ్చిన గౌరవాన్ని కాపాడుకోకుండా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా వ్యవహరించరాదని అన్నారు. నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీకి కంకణబద్ధులై పని చేస్తున్న వారిని పార్టీ అధిష్టానం గుర్తించాలని కోరారు. అధిష్టానం నిర్ణయం మేరకు నడుచుకుంటామని అన్నారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కల్వల శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దళితులకు అసైన్డ్ భూములను పంపిణీ చేస్తే నేడు బిఆర్ఎస్ ప్రభుత్వం వైకుంఠ ధామాలు, పల్లె ప్రకృతి, గ్రామీణ క్రీడా ప్రాంగణాల పేరిట 40 ఏళ్ల క్రితం దళితులకు పంపిణీ చేసిన భూములను లాక్కుంటుందని ఆరోపించారు. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే దళితుల భూములను తిరిగి పంపిణీ చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో నాయకులు రాజయ్య గౌడ్, పంజా శ్రీనివాస్, కోదాది ప్రశాంత్ తదితరులున్నారు.

## రైతులు అధైర్యపడొద్దు... అండగా రాష్ట్ర ప్రభుత్వం

**- ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



అకాల వర్షాలతో నష్టపోయిన రైతులు ఎవ్వరూ కూడా అధైర్య పడొద్దని, తెలంగాణ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. ఆదివారం జూలపల్లితోపాటు మండలంలోని చీమలపేట, ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్, బురహాన్ మియ్యాపేట్ గ్రామాలలో శనివారం రాత్రి కురిసిన అకాల వర్షానికి నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ కష్టించి పండించిన పంట చేతికి వచ్చే సమయానికి వర్షం పంటలను తుడిచి పెట్టుకుపోయిందని రైతులు దిగాలు చెందవద్దని, పూర్తి స్థాయిలో అధికారులతో సర్వే చేయించి నివేదికలను ప్రభుత్వానికి పంపుతామని, ప్రభుత్వం కూడా రైతులకు అండగా ఉంటుందని అన్నారు. త్వరలోనే ప్రతి నష్టపోయిన రైతుకు పరిహారం అందించే విధంగా ముఖ్యమంత్రి చర్యలు చేపడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపిలు, జడ్పిటిసిలు, మండల పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ చైర్ పర్సన్‌లు, పిఎసిఎస్ చైర్మన్‌లు, ఎఎంసి చైర్మన్‌లు, డైరెక్టర్‌లు, పట్టణా అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కౌన్సెలర్‌లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కో ఆప్షన్‌లు, ఉప సర్పంచ్‌లు, గ్రామ శాఖ అధ్యక్షులు, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలున్నారు.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

కోరుట్ల, ప్రభాతవార్త



ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుట్ల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రైతులు ఇటీవల ఈదురు గాలులతో కురిసిన అకాల వర్షాలతో పంట తీవ్ర స్థాయిలో నష్ట పోయారన్నారు. వరి, మామిడి పంట రైతులకు తీవ్రంగా నష్టం వాటి ల్లిందని, వారిని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయ కులు శ్రీనివాసన్, గణేష్, వెంకటేష్, రాములు, ఖాదుల్లా, మోహన్‌రావు, లక్ష్మీపతి, మారుతి, ప్రభాకర్, రాజం, వెంకటేషం తదితరులు పాల్గొన్నారు.

## ఐవీఎఫ్ పరీక్షా సెంటర్ ప్రారంభం

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని దూలూర్ గ్రామానికి చెందిన ప్రముఖ వైద్యురాలు కరీంనగర్ లక్ష్మీ నారాయణ ఆస్పత్రి రేఖరాణి విద్యాసాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐవీఎఫ్ సంతాన సాఫల్య కేంద్రాన్ని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఈ శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ శిబిరంలో కోరుట్ల, మేడిపల్లి, కథలాపూర్ మండలాలకు చెందిన ప్రజలు చికిత్స చేయించుకోగా వారికి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం భూమయ్య, మార్కెట్ కమిటీ చైర్మెన్ గుండారపు సౌజన్యగంగాధర్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బొడ్డు బాలు, సింగిల్ విండో చైర్మెన్ చుక్క దేవరాజం, చీటి విద్యాసాగర్‌రావు, ఎస్సై శ్వేత, వెంకటేశ్వర్‌రావు, నాయకులు రాజరెడ్డి, లింబాద్రి, అరుణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# టిబిసి జేసిసి ఆధ్వర్యంలో బసవేశ్వర జయంతి వేడుకలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

కుల, మత, వర్ణ,వర్గ వ్యవస్థను రూపు మాపేందుకు నడుంబింగించిన సంఘ సంస్కర్త బసవేశ్వరుడని టిబిసి జెఏసి రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని వాణినగర్ బసవ కూడలిలో ఉన్న బసవేశ్వరుడి విగ్రహానికి హరి అశోక్‌కుమార్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారి విజయ్,జిల్లా ప్రతి నిధులు పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. అనంతరం హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ స్త్రీ,పురుష అసమానతలు,బాల్య వివాహాలు, సతీసహగమనం వంటి సామాజిక దురాచారాలను ఎదు ర్కొనేందుకు బసవేశ్వరుడు ఆనాడే కృషిచేశాడని, దళితులకు ఆలయ ప్రవేశం కల్పించాలని, ఉద్యమించిన ప్రగతి శీలి బసవే శ్వరుడని కొనియాడారు.మొట్టమొదటి కులాంతర వివాహం చేసి సమాజ గమనాన్ని ప్రభావితం చేసిన మొట్టమెదటి సంఘ సేవకుడు




మనుషులంతా ఒక్కటే,కుల మత్లాలేవు అంటూ సమరభేరి మోగించిన మహనీయుడు బసవేశ్వరుడు ఈ సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తున్నాడని కీర్తించారు.కెసిఆర్ ముఖ్యమంత్రి అయిన వెంటనే బసవేశ్వరుడి జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నారని,ట్యాంక్ బాండ్‌పై బసవేశ్వరుడి విగ్రహం ఏర్పాటు చేసి,బసవ భవన్ ఏర్పాటుకు స్థలం కేటాయించి జాతి గౌరవాన్ని కెసిఆర్ పెంచారని కొనియాడారు.నాడు బసవేశ్వరుడు తన ప్రవచనాలతో సనాతన ధర్మాన్ని భోదిస్తే,నేడు ముఖ్యమంత్రి కెసిఆర్ తన పరిపా లనతో సమసమాజ స్థాపన కోసం, సామాజిక తెలంగాణ అభివృద్ధి కోసం చేస్తున్న కృషి వర్ణించలేదని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర ప్రదాన కార్యదర్శి బండారి విజయ్, ఉపాధ్యాక్షుడు సింగం భాస్కర్, జిల్లా అధ్యక్షుడు కె.లక్ష్మణ్, యువజన అధ్యక్షుడు కూసరి అనిల్‌కుమార్, కార్యదర్శి పంబాల రాంకుమార్, మహిళా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి,పట్టణ అధ్యక్షు రాలు సింగం పద్మ,ఉమ్మడి విద్యార్థి జెఏసి జిల్లా అధ్య క్షుడు ధోనూరి భూమాచారి,టిబిసి జెఏసి సంక్షేమ, యువజన,మహిళా, విద్యార్థి, ఉద్యోగ,ఉపాధ్యాయ,కార్మిక,పెన్షనర్స్ ,సీనియర్ సిటిజన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పరామర్శ

గొల్లపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు నిశాంత్‌రెడ్డి తాత,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు లింగారెడ్డి నాన్న అయిన ముస్కు భూమారెడ్డి శనివారం



గుండె పోటుతో మరణించగా కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి ఆదివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అదే విధంగా గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన ముస్కు కిష్టారెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలుసుకొని వారిని కలిసి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిల గురించి అడిగి తెలుసుకున్నారు.వెంట సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాండ్ర సురేందర్,సర్పంచ్ రేవెళ్ల సత్యనారాయణ గౌడ్,ఉప సర్పంచ్ కొండ వెంకటేష్‌గౌడ్,నేరెళ్ల మహేష్,సంకటి శేఖర్, రాజారాంరెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తడగొండ విజయ్‌కుమార్,చెవులమద్ది గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి వృద్ధుడు మృతి

వెల్గటూర్,ప్రభాతవార్త :



ప్రమాదవశాత్తు బావిలో పడి వృద్ధుడు మృతి చెందిన సంఘటన వెల్గటూర్ మండలం కిషన్‌రావుపేట గ్రామంలో ఆదివారం జరిగింది.ఎస్సై నరేష్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన కుషనపల్లి రాజయ్య(75) గ్రామంలో 17వ తేది రాత్రి చిరుతల రామాయణ నాటక ప్రదర్శన చూడడానికి వెళ్లి ఇంటికి రాలేదు.కుటుంబ సభ్యులు మృతుడు రాజయ్య కోసం వెతుకగా ఆదివారం ఉదయం శవమై తేలాడు.రామాయణ నాటక ప్రదర్శన సమీపంలో బావి ఉండడంతో ప్రమాదవశాత్తు కాలు జారీ పడి మృతి చెందినట్లు తెలిపారు.మృతుని కోడలు కుషపల్లి గంగ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**- జడ్పీటీసీ నాగం**

చందుర్తి, ప్రభాతవార్త :



అకాల వర్షంతో పంటనష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని చందుర్తి జడ్పీటీసీ నాగం కుమార్ అన్నారు. శనివారం సాయంత్రం అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులను, పంటలను క్షేత్రస్థాయిలో ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యంతో చేతికందిన వరిపంట పూర్తిగా నష్టపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం వెంటనే పంటనష్టపోయిన రైతులకు పరిహారం అందజేసి ఆదుకోవాలన్నారు. రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ రవి మండలంలో జోగాపూర్, కిష్టంపేట, రామారావుపల్లి గ్రామాల్లో పూర్తిస్థాయిలో పంటనష్టం సర్వే చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి రమ్య, నాయకులు అంబిరి నరేష్, రైతులు పాల్గొన్నారు.

## రైతులను పలకరించిన ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

కొడిమ్యాల,ప్రభాతవార్త :



చొప్పదండి నియోజకవర్గంలోని కొడిమ్యాల మండలంలో హిమ్మత్‌రావుపేట్, శనివారంపేట, తిరుమలాపూర్, కోనాపూర్, ఆరు మండలాల్లో శనివారం కురిసిన భారీ వడగండ్ల వాన వల్ల,ప్రకృతి వైపరీత్యం వల్ల నియోజకవర్గంలో 90 శాతం రైతులు నష్టపోవడం జరగడం చాలా బాధాకరమన్నారు చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్.అధికారులంతా పూర్తిస్థాయిలో గ్రామ,గ్రామాన మూడు నాలుగు రోజుల్లో సర్వే చేస్తారని రైతులకు తెలిపారు.రైతులు ఎవరు కూడా ఆందోళన చెందవద్దని,శనివారం రాత్రి ముఖ్యమంత్రి కెసిఆర్,ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్,పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని,ప్రభుత్వం తరపున అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు.కల్లాలో ఉన్న ధాన్యం మొలకెత్తిన,రంగు మారిన,ఏ పరిస్థితుల్లో ఉన్న ప్రతి ధాన్యపు గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తదన్నారు.రైతన్న ఆందోళన చెందవద్దు.మీకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉంటుందని ఎమ్మెల్యే రైతులకు భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కృష్ణారావు,సహకార బ్యాంక్ అధ్యక్షుడు రాజనరసింగరావు,టిఆర్ఎస్ మండల అధ్యక్షులు పులి వెంకటేష్‌గౌడ్,వ్యవసాయ అధికారి జ్యోతి,అంకం రాజేశం,కొండగట్టు డైరెక్టర్ లింగాగౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## నష్టాన్ని పరిశీలించిన బిజెపి బృందం


చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలంలో అకాల వర్షంతో నష్టపోయిన పంటలను, మామిడి తోటలను సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్, బిజెపి నాయకులు మార్త సత్తయ్య, సిరికొండ శ్రీనివాస్, రాకేష్, సిర్రం తిరుపతి, హన్మయ్యచారి తదితరులు పరిశీలించారు. పంటలను నష్టపోయిన రైతులను ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన ఆదుకోవాలన్నారు. అలాగే విద్యుత్ స్తంభాలు కూలిపోయిన చోట నూతన స్తంభాలు ఏర్పాటు చేయాలన్నారు. ఇదిలా ఉండగా సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ నాయకులు కూడా పంటల నష్టాన్ని పరిశీలించి నష్టాన్ని ఎమ్మెల్యేకు వివరిస్తామని తెలిపారు.

## బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బసవ జయంతి

జగిత్యాల,ప్రభాతవార్త :



జిల్లా బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బసవేశ్వరుడి 890వ జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన టిబిసి జేఏసి రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి కెసిఆర్ బసవేశ్వరుడి జయంతిని అధికారికంగా నిర్వహించడమే కాకుండా,ట్యాంక్ బండ్‌పై మహాత్మా బసవేశ్వరుడి విగ్రహం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.రాష్ట్రంలో లింగాయత్‌లు బిసిలుగా చలామణి అవుతున్నా కేంద్రం వారిని ఓబిసిల్లో చేర్లక పోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు.బసవేశ్వరుడి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిబిసి జేఏసి రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్,జిల్లా బిసి సంక్షేమ అధికారి సాయిబాబా,సహాయ అధికారి సునీత,బిసి సంక్షేమ రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ,ఉపాధ్యాక్షుడు గాజుల నాగరాజు,కార్యదర్శి చింతల గంగాధర్,జిల్లా ఉపాధ్యాక్షుడు పెండెం గంగాధర్,టిబిసి మహిళా జెఏసి జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి,బిసి సంక్షేమ కార్యాలయ సిబ్బంది,బిసి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## శరవేగంగా పాఠశాల అభివృద్ధి పనులు

వెల్గటూర్,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు-మన బడి కార్యక్రమంతో పాఠశాలల రూపరేఖలు మారుతున్నాయి.అందులో భాగంగా వెల్గటూర్ మండలం చెగ్యాంలో పాఠశాల భవన నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నట్లు సర్పంచ్ రామిల్ల లావణ్య-సనీల్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరిచే దిశగా ఈ కార్యక్రమం క్రింద నీటి సౌకర్యంతో కూడిన టాయిలెట్స్,ఫర్నిచర్, ప్రహారీగోడ, కిచెన్‌షెడ్లు,కొత్త క్లాస్ రూమ్స్,డిజిటల్,విద్యా అమలు లక్ష్యంగా నిర్దేశించారని సర్పంచ్ తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చే బృహత్తర కార్యక్రమాన్ని ఓ యుద్ధంలా చేపట్టిన సిఎం కెసిఆర్,మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు సర్పంచ్ లావణ్య-సనీల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మెట్టుపల్లి వార్త

# యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో బిజెపి ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం

<u>మల్లాపూర్ - ప్రభాతవార్త :</u>

యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి పిలుపు మేరకు నియోజకవర్గ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మల్లాపూర్ మండల కేంద్రంలో బిజెపి ఎమ్మెల్యే ఈటెల రాజేంధర్‌దిష్టిబొమ్మను ఆదివారం దహనం చేశారు. ఈ సందర్భంగా మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పై తప్పుడు ప్రచారం చేసిన ఈటెల రాజేంధర్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తొమ్మిది సం.లుగా కెసిఆర్ ప్రభుత్వం మీద కొట్లాడుతూ ప్రభుత్వం చేసిన అక్రమాల మీద యుద్ధం చేస్తూ ఎన్నో సార్లు జైలు పాలయిన రేవంత్‌రెడ్డి మీద తప్పుడు



మాటలు మాట్లాడిన ఈటెల రాజేంధర్ నువ్వు పార్టీ మారి బిజెపిలో చేరావని తెలిపారు. కేంద్రంలో ఉన్నది బిజెపి ప్రభుత్వమే కదా..! ఎందుకు కెసిఆర్, కెసిఆర్ కుటుంబం మీద అనేక ఆరోపణలు చేసిన నువ్వు ఎందుకు వాటిని నిరూపించడం లేదని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి పై మాట్లాడిన తప్పుడు మాటలకు ఎమ్మెల్యే ఈటెల రాజేంధర్ వెంటనే క్షమాపణ చెప్పాలని చెప్పకపోతే రాజేంధర్‌ని ఎక్కడ తిరగకుండా చెస్తామని హెచ్చ రించారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ మల్లాపూర్ మండలాధ్యక్షుడు పోతు శేఖర్, ఎంపిటిసి మరిపెల్లి మల్లయ్య, సీనియర్ నాయకులు కోటగిరి ఆనంద్‌గౌడ్, సోమ నాగార్జునరెడ్డి, సరికెళ్ళ నరేష్, ఎడ్ల నవీన్, మినుగు నరేష్, సైదు గంగాధర్, మహేష్, రాకేష్, మదన్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ప్లంబర్ అసోసియేషన్ సంఘ సభ్యులకు ఈద్ మిలా ప్రోగ్రామ్

<u>మెట్‌పల్లి - ప్రభాతవార్త :</u>



మెట్‌పల్లి ప్లంబర్ అసోసియేషన్, సంఘ సభ్యులకు ఈద్ మిలా ప్రొగ్రామ్‌ని ప్లబ్ సంఘ అధ్యక్షుడు అబ్దుల్ జావిద్ ఆదివారం ఏర్పాటు చేసి ఆలాయ్ బలాయ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంఘ సభ్యులతో కలిసి అందరం ఒకటేనని అందరి పండుగలు ఒకటే సిద్ధాంతంను కలిసి మెలసి ఉండడమే సిద్ధాంతమని అందువల్లే ఇటువంటి కార్యక్రమమని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్లంబర్ సంఘ అధ్యక్షుడు అబ్దుల్ జావిద్, ఎంబిఎ ఎంబిఎ షకీల్, జి.యాదగిరి, తలారి శ్రీను, రాము, పైసల్, ఇలియాస్, కనకయ్య, ముజిబ్, రియాజ్, ముఖిమ్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఈటెల రాజేంధర్ బేషరత్‌గా రేవంత్‌రెడ్డికి క్షమాపణ చెప్పాలి



<u>మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :</u>

టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై బిజెపి ఎమ్మెల్యే ఈటెల రాజేంధర్ చేసిన తప్పుడు ఆరోపణలకు బేషరత్‌గా రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యే రాజేంధర్ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పట్టణా ధ్యక్షుడు మహ్మద్ ఖుతు బోద్దిన్ పాషా డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన స్థానిక విలే కరులతో మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి 9సం.లుగా కెసిఆర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ప్రభుత్వం చేసిన అక్రమాల మీద పోరాటం చేస్తున్న నాయకుడు రేవంత్‌రెడ్డి అని అటువంటి నాయకుడు రేవంత్‌రెడ్డిపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని తెలిపారు.

## కార్పోరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన

<u>గంభీరావుపేట, ప్రభాతవార్త :</u>



కార్పోరేట్ పాఠశాలకు ధీటుగా అన్ని వసతులతో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్నట్లు మండల నోడల్ అధికారి చంటి గంగారం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లక్కిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డిలు అన్నారు. గంభీరావుపేట మండలం గజసవింగవరం గ్రామంలోని మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వం తొలిమెట్టులో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో గుణాత్మక విద్యతో పాటు మానవీయ విలువలు పెంపొందించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మన ఊరు మన బడిలో కార్పోరేట్‌కు ధీటుగా అన్ని వసతులతో కూడిన విద్యను విద్యార్థులకు అందిస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ కాపరవేణి స్వాతిలతో పాటు ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి కళ్యాణం

<u>మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :</u>



మెట్‌పల్లి మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి-గోవిందమాంబ కళ్యాణ మహోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటి ఆధ్వర్యంలో పురోహితులు ఉదయం వేళల నుంచి స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు జరిపి వేదమంత్రోచ్చరణాల మధ్య డప్పు చప్పులతో వీరబ్రహ్మేంద్ర స్వామి-గోవిందమాంబల కళ్యాణంను అంగరంగ వైభవంగా జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కళ్యాణ మహోత్సవంను తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమంను జరిపారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు ఇల్లెందుల రాజు, ఉపాధ్యక్షుడు పూసల విష్ణు, కార్యదర్శి పూసల శ్రీనివాస్, కోశాధికారి వంగళ భక్తం, గ్రామ సర్పంచ్ బద్దం సుగుణ-రాజేష్, కార్యదర్శి ప్రశాంత్, ఎంపిటిసి బోగ వందన-గంగాధర్, వార్డు సభ్యులు, గ్రామ నాయకులు మార్‌శెట్టి రామాంజనేయులు, బలరాజం, జైడి చిన్నారెడ్డి, రఘుపతిరెడ్డి, కొమ్ములపల్లి గణేష్, కొండస్వామి భక్తులు, వీర బ్రహ్మేంద్ర స్వామి దీక్షాపరులు, కళాకారులు, గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రజా చైతన్య యాత్రను విజయవంతం చేయండి

### -ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎండి ఉస్మాన్

<u>ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :</u>

సిపిఐ పార్టీ జాతీయ సమితి పిలుపు మేరకు ఈనెల 16 నుంచి 27వరకు జరుగుతున్న ప్రజా చైతన్య యాత్రను విజయవంతం చేయాలని ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎండి ఉస్మాన్ పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సిపిఐ జాతీయ పారీట ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రజా చైతన్య యాత్రలో భాగంగా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో నేడు సాయంత్రం ఐదు గం.లకు జరిగే ప్రజా చైతన్య యాత్రలో సిపిఐ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకట్‌రెడ్డి పాల్గొంటారాని తెలిపారు. ప్రజా చైతన్య యాత్రలో అన్ని గ్రామాల ప్రజలు పాల్గొని ప్రజా చైతన్య యాత్రను విజయవంతం చేయాలని కోరారు.

## జనశక్తి నేత కూర రాజన్నను కలిసిన భూమేష్

<u>చందుర్తి, ప్రభాతవార్త :</u>

జనశక్తి కేంద్ర కమిటీ మాజీ కార్యదర్శి కూర రాజన్నను బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పిట్టల భూమేష్ ఆదివారం కలిశారు. వేములవాడ నియోజకవర్గంలో తాజా రాజకీయ పరిస్థితులపై రాజన్నతో చర్చించినట్లు పిట్టల భూమేష్ తెలిపారు. రాజన్న ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

## సమాజంలో అసమానతలను తొలగించేందుకే విశ్వహిందూ పరిషత్ పనిచేస్తుంది

### -కరీంనగర్ విభాగ్ ప్రముఖ్ విఠలాచార్య

<u>ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :</u>



సమాజంలో అసమానతలను రూపుమాపి కులాల మధ్య అంతరాలను చెరిపేందుకు విశ్వహిందూ పరిషత్ పనిచేస్తుందని కరీంనగర్ విభాగ్ ప్రముఖ్ విఠలాచార్య తెలిపారు. మండల కేంద్రంలోని విశ్వబ్రహ్మణ సంఘ భవనంలో వీరపట్నం విశ్వహిందూ పరిషత్ ధర్మ ప్రచార సమితి ప్రముఖ్‌లు ఏర్పాటు చేసిన విశ్వహిందూ పరిషత్ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ ధర్మమంటే మతం కాదని జీవన విధానమని తెలిపారు. పేదరికం, సామాజిక వర్గం అమాయకత్వాన్ని అసరాగా తీసుకుని విదేశి శక్తులు పరాయి మతస్థులు మత మార్పిడిలను ప్రోత్సాహిస్తున్నారాని అందోళన వ్యక్తం చేశారు. హిందూ ప్రచారకులు అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. గోరక్ష ప్రముఖ్ వెంకన్న గోవు ప్రాముఖ్యతపై వివరిస్తూ గోవును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా సహ కార్యవాహ్ పోహర్ తుకారాం, జిల్లా ఉపాధ్యక్షుడు గజం రాజు, మెట్‌పల్లి ప్రఖండ ప్రముఖ్ మర్రి భాస్కర్, నేమూరి సత్యనారాయణ, ఉటూరి ప్రదీప్, మల్లాపూర్ మండల విహెచ్‌పి ధర్మ ప్రసారా సమితి ప్రముఖులు, వీరపట్నం మండల ధర్మ ప్రచార సమితి ప్రముఖులు పాల్గొన్నారు.

## భక్తుల దాహార్తిని తీర్చేందుకు ఎంపిటిసి తాగునీరు ఏర్పాటు

<u>తంగళపల్లి, ప్రభాతవార్త :</u>



తంగళపల్లి మండలంలోని చిన్నలింగాపూర్‌లో పెద్దమ్మతల్లి జాతర మహోత్సవాన్ని పురస్కరించుకొని భక్తుల దాహార్తిని తీర్చేందుకు ఎంపిటిసి బైరినేని రాము 100 కూల్ వాటర్ బబుల్‌లు ఏర్పాటు చేయగా ఎంపీపీ పడగల మానస, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు కోడి అంతయ్య హాజరై ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎండతీవ్రతను దృష్టిలో ఉంచుకొని భక్తులకు తాగునీరును ఏర్పాటు చేసిన రామును వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అవినాష్‌రెడ్డి, ఎంపిటిసి బైరినేని రాము, మాజీ ఏఎంసి డైరెక్టర్ రాజేశ్వరరావు, మాజీ ఎంపిటిసి శాగ దేవేందర్, ముదిరాజ్ సంఘం సభ్యులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన బాధితులను అదుకుంటాం..

## -జడ్పీ చైర్మన్ అరుణ

కోనరావుపేట,ప్రభాతవార్త



ఆకాల వర్షంతో నష్టపోయిన బాధితులను అదుకుంటామని రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ అన్నారు. ఆదివారం కోనరావుపేట మండలం గోవిందరావుపేట, బావుసాయిపేట గ్రామాల్లో ఆకాల వర్షంతో నష్టపోయిన బాధితులను ఆమె పరామర్శించారు. నష్టపోయిన పంట పొలాలను, కూలిన విద్యుత్ స్తంభాలు,ట్రాన్స్ ఫార్మర్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాధితులు ఎవరూ కూడా ఆందోళన చెందవద్దనీ, ఉన్నతాధికారులతో మాట్లాడి నష్ట పరిహారం త్వరలోనే అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. బాధిత కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం ఎప్పుడూ అండగా నిలుస్తుందన్నారు. అనంతరం నష్టపోయిన వాటి పై వెంటనే సర్వే చేయించి, పరిహారం అందించాలనీ అడిషనల్ కలెక్టర్ ఖీమ్యా నాయక్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఆయన వెంట సర్పంచ్‌లు గంగాధర్,రజిత,సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి,పాక్స్ చైర్మన్ బండ నర్సయ్య,సంకినేని రామ్మోహన్‌రావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, అధికారులు,నాయకులు ఉన్నారు.

# అత్యాధునిక టెక్నాలజీ సాయంతో సెల్‌ఫోన్ రికవరీ..బాధితునికి అందజేత

తంగళపల్లి, ప్రభాతవార్త :



అత్యాధునిక టెక్నాలజీ సీఈఐఆర్ అప్లికేషన్ సాయంతో పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను బాధితునికి అప్పగించారు తంగళపల్లి పోలీసులు. ముస్తాబాద్ మండలం పోతుగల్‌కు చెందిన మామిండ్ల రాజు అనే వ్యక్తి జనవరి 10, 2023 న గండిలచ్చపేట గ్రామంలో దారి మధ్యలో తన మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నాడు. సదరు వ్యక్తి తంగళపల్లిలో ఫిరానయదు చేయగా నూతన టెక్నాలజీ సిఈఐఆర్‌ని ఉపయోగించి మొబైల్ దుబ్బాక మండలం చెల్లాపూర్‌లో ఉందని గుర్తించి పోలీసులు ఫోన్‌ను స్వాదీనం చేసుకొని బాధితునికి అందించారు. ఈ సందర్భంగా తంగళపల్లి ఎస్ఐ మాట్లాడుతూ సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిష్టర్(సిఈఐఆర్) అప్లికేషన్ ద్వారా చోరీకి లేదా పోగొట్టుకున్న మొబైల్‌ను వెతికిపట్టుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. మొబైల్ ఫోన్ పోతే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సాంబశివరావు, నరేందర్ ఉన్నారు.

# ఇల్లు కూలిన బాధితులకు డబుల్ బెడ్‌రూం ఇయ్యాలె..

## -ఆకాల వర్షంతో నష్టపోయిన బాధితులకు పరామర్శ

## -పంట నష్టపరిహారం చెల్లించాలి

## -బీజేపీ జిల్లా కార్యదర్శి సురేందర్‌రావు

కోనరావుపేట,ప్రభాతవార్త



ఆకాల వర్షంతో కూలిన ఇల్లు బాధితులకు వెంటనే డబుల్ రూం మంజూరు చేయాలని బీజేపీ జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్‌రావు డిమాండ్ చేశారు.ఆదివారం కోనరావుపేట మండలం బావుసాయిపేట, వట్టిమల్ల గ్రామాల్లో పర్యటించారు. రాత్రి కురిసిన ఆకాల వర్షాలతో కోళ్ల ఫాం షెడ్,కూలిన ఇల్లు, నష్టపోయిన పంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లలతో కలిసి పూరి గుడిసేలో నివాసం ఉంటున్న మహిళకు, రాత్రి కురిసిన ఆకాల వర్షాలతో నేలమట్టం కావడంతో నిల్వ నీడ లేకుండా పోయిందన్నారు.ఇప్పటి వరకు కోనరావుపేటలో ఒక్క డబుల్ బెడ్‌రూం ఇవ్వలేదని, ఇప్పటికైనా ఇల్లు కూలిన బాధితులకు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆకాల వర్షంతో నేలమట్టం అయిన పంటలకు వ్యవసాయాధికారులతో సర్వే చేయించి, ఎకరం పొలానికి రూ.25 వేలు నష్టపరిహారం అందించాలన్నారు. బాధితులకు అండగా బీజేపీ పార్టీ నిలుస్తుందన్నారు. వారి పరిహారం అందించే వరకు తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతమన్నారు.ఆయన వెంట బీజేపీ నాయకులు ఉన్నారు.

# ఆశ్రమ పిల్లలకు పండ్ల పంపిణీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



అక్షయ తృతీయ సందర్భంగా భవానీ గార్డెన్స్ గ్రూప్ మహిళలు గోదావరిఖనిలోని అమ్మ పరివార్ ఆశ్రమంలోని పిల్లలకు ఆదివారం పండ్లు, స్వీట్స్ పంపిణీ చేశారు. చేశారు. సమాజ సేవలో భాగంగా పిల్లలకు తమంతు సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు గ్రూప్ మహిళలు తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామని ఈ సందర్భంగా మహిళలు అన్నారు. కార్యక్రమంలో గ్రూప్ మహిళలు పాల్గొన్నారు.

# రెండు బైక్‌లు ఢీ..

## -ముగ్గురికి తీవ్రగాయాలు

## -పోలీసు వాహనంలో క్షతగాత్రులను తరలింపు

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం నిజామాబాద్ ఎల్లమ్మ ఆలయ వద్ద రెండు బైక్‌లు ఢీ కొట్టుకోవడంతో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్లమ్మ ఆలయం వద్ద సిరిసిల్ల-కోనరావుపేట ప్రధాన రహదారి పై రెండు బైక్‌లు ఎదురు ఎదురు ఢీ కొట్టడంతో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో పోలీసులకు స్థానికులు సమాచారం అందించడంతో ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి సంఘటన స్థలానికి చేరుకోని పోలీసు వాహనంలో సిరిసిల్ల ఏరియా ఆస్పత్రికి తరలించి, వైద్య సేవలందిస్తున్నారు. కాగా క్షతగాత్రులు కోనరావుపేట, బొల్లారం గ్రామాలకు చెందిన వారుగా పోలీసులు పేర్కొన్నారు.

# నష్టపోయిన పంటలకు ప్రభుత్వం పరిహారం అందిస్తుంది

## - బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లా మనోహర్ రెడ్డి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



నష్టపోయిన పంటలకు ప్రభుత్వం పరిహారం అందిస్తుందని, రైతులు ఎవ్వరూ చింతించవద్దని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లా మనోహర్ రెడ్డి అన్నారు. శనివారం కురిసిన అకాల వర్షం, గాలి బీభత్సనానికి పెద్దపల్లి జిల్లాలోని గ్రామాల్లో నెల రాలిన మామిడి పండ్ల తోటలను ఆదివారం ఆయన పరిశీలించారు. రైతులు దిగాలు చెందవద్దని, రైతులకు అండగా ముఖ్యమంత్రి కెసిఆర్ నిలుస్తారని అన్నారు. ఆయన వెంట అధికారులు, నాయకులున్నారు.




# అకాల వర్షం... అపార నష్టం

వీర్నపల్లి, ప్రభాతవార్త:



వీర్నపల్లి మండలంలో శనివారం కురిసిన వర్షానికి తీవ్ర నష్టం వాటిల్లింది. కంచర్లలోని వందల ఎకరాల్లో వరి గింజలు నేల రాలాయి. ఈదురు గాలుల ప్రభావంతో పైరు నేలకొరిగింది. వన్‌పల్లిలో కొనుగోలు కేంద్రంలో ధాన్యం తడిసి ముద్దయ్యింది. గాలలుకు రోడ్లపైకి చెత్త చెదారం చేరి, కొమ్మలు విరిగిపడ్డాయి. కంచర్లలో రైతులు గింజలు రాలిన వరి పైరుతో ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థికంగా నష్టపోయిన తమను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాచార్ల హరీష్, మద్దవేణి బాలయ్య, సత్తయ్య, బండి బాలయ్య, శెట్టి అనిల్, మల్లారెడినడ, అబ్బనవేణి నరేష్, పిట్టల లక్ష్మినారాయణ, కార్యం లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

వీర్నపల్లి, ప్రభాతవార్త:

అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని భాజపా సీనియర్ నాయకుడు బండారి మహేష్ డిమాండ్ చేశారు. మండలంలో 70 శాతం పొలాలు ధ్వంసమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పంటలకు ఫసల్ బీమా చెల్లించి ఉంటే ఆర్థికంగా ఆసరా దక్కేదని చెప్పారు. పంట నష్టపోయిన రైతులకు రూ. 25 వేల పరిహారాన్ని అందజేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడగామని చెప్పారు. ఈ కార్యక్రమంలో దిశ కమిటీ సభ్యుడు పీర్యా, నాయకులు రమేష్, గోవర్ధన్, విజయ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి రూ.20 లక్షల చెక్కు అందజేత

## -తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రిజనల్ మేనేజర్ గంగాధర్

కోనరావుపేట,ప్రభాతవార్త



బ్యాంక్ సేవలు పూర్తి స్థాయిలో వినియోగదారులకు అందేలా కృషి చేస్తామని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రిజనల్ మేనేజర్ బి.గంగాధర్ అన్నారు. కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రమాదవశాత్తు మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి ప్రమాద బీమా చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు పూర్తి స్థాయిలో సేవలందించేందుకు తమ బ్యాంకు ఉద్యోగులు ముందు ఉంటారని అన్నారు.గ్రామానికి చెందిన నిషాని రాజు ప్రమాదంలో మృతి చెందగా, అతనికి ఎస్‌బీఐ జనరల్ ఇన్స్యూరెన్స్ ద్వారా రూ. 20 లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. దీంతో మృతిని భార్యకు ఆ చెక్కును అందజేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం బ్యాంక్ లావాదేవిలపై వినియోగదారులకు అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కేతిరెడ్డి అరుణ, స్థానిక బ్యాంక్ మేనేజర్ ఉపేందర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, నిమ్మపల్లి మేనేజర్ మీర్జ్, బ్యాంక్ అధికారులు రుపేందర్, రామకిషన్,వెంకటరమణ,మహేష్, వెంకట్, రియాజ్, సీఏ,సీసీలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# 38 వ రోజు జోరుగా సాగిన సీఎల్పీ నేత భట్టి పాదయాత్ర

మొదటి పేజీ తరువాయి..





ఆదివారం జమ్మికుంట మండలం శాంతినగర్ కాలనీ నుంచి బయలుదేరిన పాదయాత్ర మడిపల్లి, అంకుషాపూర్, కమలాపూర్ మండలం భీంపల్లి, ఉప్పల్, కమలాపూర్ మండల కేంద్రానికి చేరకున్నది. సుమారు 16 కిలోమీటర్ల మేర సాగిన పాదయాత్రలో అడుగడుగున ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వారిచ్చిన విజ్ఞప్తులను స్వీకరిస్తూ భట్టి తన పాదయాత్రను ముందుకు కొనసాగించారు. మడిపల్లి గ్రామంలో నేరేళ్ళ వెంకన్న వ్యవసాయ పొలం వద్ద తడిసిన ధాన్యాన్ని భట్టి పరిశీలించారు. శనివారం రాత్రి కురిసిన వర్షానికి దాదాపు 400 బస్తాల ధాన్యం తడిసి ముద్దయిందని, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా ఐకెపి నిర్వాహకులు ఇబ్బందులు పెడతారని, రైతుల ఒత్తిడికి కొనుగోలు చేసిన రైస్‌మిల్లర్లు బస్తాకు నాలుగు కేజీల ధాన్యం తరుగు తీసేయడం వల్ల తమకేమి ప్రయోజనం కలగదని వాపోయారు. ఆకాల వర్షం, రైస్ మిల్లర్ల దోపిడి వల్ల ఆరుగాలం కష్టపడిన తమకు మిగిలేది ఏమిటని మరో రైతు రాచమల్ల మహేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్‌లో కొనుగోలు చేయకపోవడంతో మొక్కజొన్న పంటను రోడ్డుపైన ఆరబెటిన్టన చింతంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాదయాత్రకి ఎదురు వచ్చి మొక్కజొన్న కంకులను చూపిస్తూ ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యం వల్ల 2500 క్వింటా ధర ఉన్నది ఇప్పుడు 1600 కు పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఎ, బిఈడీ చదివిన తనకు ఉద్యోగం రాకపోవడంతో వ్యవసాయ పనులకు వెళ్తున్నట్లు అంకుషాపూర్ గ్రామానికి చెందిన చెల్పూరి అనిత ఆవేదన వ్యక్తం చేసింది. కష్టపడి చదువుకుని కోచింగ్ కి వెళ్తే పేపర్ లీకేజీ కావడం వల్ల చేసిన అప్పులు తీర్చడానికి తిరిగి పొలం పనులకు వెళ్తున్నామని కళ్ళల్లో ఉబికి వస్తున్న కన్నీళ్ళను అపుతూ తన ఆవేదనను వెళ్లగక్కింది. ఆమె ఆవేదనతో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క కొంత భావోద్వేగానికి గురయ్యాడు. కొలువల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో అవస్థలు పడుతున్న విద్యార్థుల కష్టాలు మరో 8 నెలలలో తీరిపోతాయని, ఇందిరమ్మ రాజ్యంలో కష్టాలు పాలు కాకుండా మేముచూసుకుంటామని అన్నారు. అంకుషాపూర్ లో గుండెకారి రాములు రాధా దంపతులకు సంబంధించిన పూరి గుడెసెను పరిశీలించారు. డబుల్ బెడ్ రూమ్ కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికి తమకు ఇల్లు ఇవ్వలేదని అన్నారు. ఇటీవల ప్రమాదంలో తన భర్త కాలువిరిగిందని అయిన పెన్షన్ రావడం లేదని, కాంగ్రెస్ ఇచ్చిన ఇంటి స్థలంలో గుడిసె వేసుకుని ఇద్దరు పిల్లలతో బతుకుతున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూఎపాయలు ఆర్థిక సాయం చేస్తామని హామీ ఇచ్చారు.

**నీటి కుంటలో నీటి ప్రాంగణం...:** అంకుషాపూర్ గ్రామంలో నీటి కుంటలో ఉన్న తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాన్ని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పరిశీలించారు. క్రీడా ప్రాంగణం బోర్డు తప్ప మైదానం కనిపించడం లేదన్నారు. మిషన్ భగీరథ మాదిరిగానే ఊరూరుకి ఇలాంటి బోర్డులు ఏర్పాటు చేసి ప్రజల సంపదను పాలకులు దోపిడి చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా అని మహిళలను ఆరా తీశారు.... తెలంగాణను కేసీఆర్ బంగారు తెలంగాణ చేశాడా అని అన్నారు. తమకు మిషన్ భగీరథ నీరు రావడం లేదని, డబుల్ బెడ్ రూం ఇవ్వలేదని, మూడు ఎకరాల భూమి ఇవ్వలేదని, రేషన్ షాపుల్లో బియ్యం తప్ప మరే ఇతర వస్తువులు ఇవ్వడం లేదని తెలిపారు అన్ని ఇస్తామని మోసం చేసిన ఈ ప్రభుత్వాన్ని మార్చుకుందాం సార్... మీరు గట్టిగా మాకోసం కొట్లాడండి అంటూ అంకుషాపూర్ ప్రజలు భట్టి విక్రమార్కను కోరారు. జోష్ కోసం సీఎల్పీ నేత భట్టి విక్రమార్క డప్పు వాయించారు.

**పాదయాత్రకు సంఘీభావం...:** సీఎల్పీ నేత భట్టి విక్రమార్క నిర్వహిస్తున్న పాదయాత్రకు మాజీ ఎంపిలు పొన్నం ప్రభాకర్, సిరిసిల్ల రాజయ్యలు ఆదివారం అంకుషాపూర్ గ్రామానికి వచ్చి స్వాగతం పలికి సంఘీభావం ప్రకటించారు. ఆ తర్వాత కమలాపూర్ వరకు భట్టితో కలిసి కదం తొక్కారు. ఈ పాదయాత్ర జమ్మికుంట మండలంలో పూర్తి అయి వరంగల్ జిల్లా కమలాపూర్ మండలం భీంపల్లిలోకి ప్రవేశించారు. ఈ పాదయాత్రలో ఏఐసిసి కమిటి సభ్యులు ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పత్తి కృష్ణారెడ్డి, నాయకులు సాంబశివ రెడ్డి, శంకర్, సదానందం, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

## వరికి రూ.2500 గిట్టుబాటు ధర కల్పిస్తాం

**- సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క**



**ప్రభాతవార్త, ఇల్లందకుంట:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వరికి రూ.2500 గిట్టుబాటు ధర కల్పిస్తామని సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క అన్నారు. హాత్‌సేహాత్‌జోడో యాత్రలో భాగంగా సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క చేస్తున్న పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఆదివారం మడిపల్లికి చేరిన సందర్భంగా ఇల్లందకుంట మండల కాంగ్రెస్ నాయకులు వంగ రామకృష్ణ ఆధ్వర్యంలో భట్టి విక్రమార్కను కలిసి వారికి నాగలిని బహూకరించి అనంతరం రైతాంగ సమస్యలను వివరించారు. రైతులు ఏ పంట వేసిన అటు కల్తీ విత్తనాల బెడద, ఇటు కోతకు వచ్చే సమయంలో చీడ పీడలు బెడద అలాగే తెగుళ్లకు అయ్యే విపరీత ఖర్చులు, అంతేకాకుండా పంట కోత సమయంలో అకాల వర్షాల వల్ల పంట చేతికి రాక, వచ్చిన పంటకు గిట్టుబాటు ధర లేక చివరికి పెట్టుబడి ఖర్చులు కూడా రాని పరిస్థితి ఉందని తెలిపారు. దీనిపై స్పందించిన సిఎల్‌పి నేత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వరంగల్ రైతు డిక్లరేషన్‌ను అమలు చేస్తామని, అలాగే వరికి రూ.2500 గిట్టుబాటు ధర కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట మండల కాంగ్రెస్ నాయకులు గూడెపు ఓదెలు, అరెల్లి రమేష్, మర్రి వీరారెడ్డి, గడ్డి శ్రీనివాస్, జిల్లేల జలంధర్ రెడ్డి, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓదెలలో భారత్ పెట్రోలియం బంక్ ప్రారంభోత్సవం

**- సత్తన్నకు అభినందనలు తెలిపిన వాహనదారులు**

**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన సత్యనారాయణ ఫిల్లింగ్ స్టేషన్ (భారత్ పెట్రోల్ బంక్) ను క్యాతం సత్యనారాయణ తల్లి క్యాతం లక్ష్మి అలాగే మాజీ ఎంపిపి బుద్దె రామస్వామి మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ చేతుల మీదుగా ఘనంగా పెట్రోల్ బంక్ ను ప్రారంభోత్సవం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా వాహనదారులు ఎదుర్కొంటున్న పెట్రోల్, డీజీల్ బంక్ లేకపోవడం వలన వాహనదారులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఓదెలలో పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు వాహనదారులకు ఎంతో సౌకర్యం ఈ పెట్రోల్, డీజీల్ బంక్ ను ఏర్పాటు చేసిన సత్యనారాయణకు పలువురు వాహనం దారులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, మాజీ ఎంపిపి బుద్దె రామస్వామి, ఉప సర్పంచ్ తీర్థాల కుమార్, గోలి లింగారెడ్డి, ఐరెడ్డి కిషన్ రెడ్డి, బుద్దె పోశెట్టి, నరేష్, ఆలయ కమిటి డైరెక్టర్ చింతం వెంకట స్వామి, శ్రీకాంత్ గౌడ్, కుమారస్వామి, సదానంద చారి, డాక్టర్ భీష్మ చారి, వంగ రాయమల్లు, శెట్టి అల్లోజి, బాలరాజు, చేరాలు, శంకరయ్య, రామచంద్రం, వెంకటేశ్వర్లు, మల్లయ్య, సూరి, లక్ష్మణ్, సదానందం, వెంకన్న, ప్రసాద్, మల్లేశం, ప్రజా ప్రతినిధులు, పలు పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సమాజంలో సమరసతాభావాన్ని పెంపొందించాలి

**ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘ చాలక్ డా.భీమనాతిని శంకర్**

**వాల్మీకి ఆవాసంలో ఘనంగా సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు**





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** కుల, వర్గ విభేదాలకతీతంగా సమాజంలో సమరసతా భావాలను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘచాలక్ డా.భీమనాతిని శంకర్ అన్నారు.సేవా భారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాసంలో ఆదివారం సామూహిక శ్రీ సత్యనారాయణస్వామి వ్రతాలను ఘనంగా నిర్వహించారు.జగిత్యాల పట్టణం నుండే కాకుండా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి సుమారు 250 మంది జంటలు పాల్గొని సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా డా.బి శంకర్ మాట్లాడుతూ గ్రామీణ నిరుపేద విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాసంలో విద్యా సంవత్సరం ముగింపు సందర్బంగా ప్రతి సంవత్సరం విద్యార్థుల,తల్లిదండ్రులు,వారి సంరక్షకులు,సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించడం జరుగుతుందన్నారు .కుల,వర్గ,ధనిక,బీద తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు సమానమే అన్న భావాన్ని ప్రజల్లో నింపేందుకు ఇలాంటి కార్యక్రమాలను సేవ భారతి నిర్వహిస్తుందన్నారు.సమాజంలోని దాతల సహకారంతో నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాస విద్యార్థులకు చక్కటి వసతి సౌకర్యాలతో కూడిన నూతన భవనాన్ని నిర్మిస్తున్నామని,ఈ భవన నిర్మాణానికి తమ వంతు సహకారాన్ని అందించాలని ఈ సందర్బంగా కోరారు.అనంతరం సహపంక్తి భోజనాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆవాసం అధ్యక్ష,కార్యదర్శులు జరిగే పురుషోత్తం, మదన్మోహన్‌రావు, కమిటీ సభ్యులు డా.ధనుంజయ, లక్ష్మారెడ్డి,శ్రీనివాస్, సంపూర్ణచారి,మధుకర్,అశోక్‌రావు,మల్లేషం,తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తున్న నరేంద్రమోడి

**- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి**

**రామడుగు ప్రభాతవార్త:** ఎన్నికల హామీలను విస్మరించి కార్మిక హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తున్న నరేంద్రమోడి ప్రభుత్వానికి రానున్న రోజుల్లో పతనం తప్పదని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి హెచ్చరించారు. దేశవ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపైన దేశవ్యాప్తంగా చేపట్టిన సిపిఐ ప్రచార యాత్ర కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండల కేంద్రానికి చేరుకుని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కొయ్యడ సృజన్‌కుమార్ అద్యక్షతన జరిగిన సభకు ముఖ్య అథితులుగా హాజరైన సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ నన్ను నమ్మండి ఈ దేశానికి కాపలా దారుడిగా ఉంటానని ఎన్నికలకు ముందు ప్రగల్బాలు పలికిన మోది అధికారాన్ని హస్తగతం చేసుకొన్న తర్వాత పేదల రక్తాన్ని పీల్చి కార్పోరేట్‌గద్దలకు దోహదపడే విధంగా చట్టాలను చేస్తున్న జిత్తులమారి మోడిని గద్దెదింపాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు దేశాన్ని 14 మంది ప్రధానుల కాలంలో యాభై లక్షల కోట్ల రూపాయలు అప్పు చేసిపోతే, మోడీ ఎనిమిది సంవత్సరాల పరిపాలనలో దాదాపు ఒక లక్ష కోట్ల రూపాయలు అప్పులు చేశారని విమర్శించారు. నోట్లు రద్దు చేసి నల్లదనాన్ని వైట్ మనీగా మార్చి పేదల అకౌంట్‌లో డబ్బులు వేస్తామని, దేశంలో ఉగ్రవాదాన్ని అంతం చేస్తానని చెప్పి ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండానే ఆగ మేఘాల మీద నోట్లు రద్దు చేసి దాదాపు వంద మందికి పైగా చావుకు కారకులుగా మిగిలారే తప్ప ఉగ్రవాదాన్ని పెకిలించ గలిగారా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, సిరిసిల్ల జిల్లా కార్యదర్శి గుంటి వేణు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అద్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, మహిళ నాయకులు గూడెం లక్ష్మి, కిన్నెర మల్లవ్వ, యాద పద్మ, నాయకులు పొనగంటి కేదారి, బుచ్చన్న యాదవ్, సురేందర్ రెడ్డి, పైడిపల్లి రాజు, గోడిశాల తిరుపతి గౌడ్, ఉమ్మెంతుల రవీందర్ రెడ్డి, మచ్చ రమేష్, వెంకటేష్, గంటె రాజేశం, కనుకయ్య, తదితరులు పాల్గొన్నారు.



# దళిత రత్న అవార్డు గ్రహీతలను సన్మానించిన మంత్రి



**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రతిష్ఠాత్మక దళిత రత్న అవార్డు అందుకున్న అవార్డు గ్రహీతలకు తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదివారం నాడు కరీంనగర్ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. దళిత రత్న అవార్డు గ్రహీతలు గోదావరిఖనికి చెందిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మైన రాజేష్, కాంపల్లి సతీష్, యునైటెడ్ దళిత ఫ్రంట్ మీడియా సర్వీసెస్ ఇన్‌ఛార్జి ములుగు రాజులకు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి శాలువాలు కప్పి, పూలబొకేలు, అవార్డులను అందజేసి ఘనంగా సన్మానించి, అభినందించారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్, ఆల్ ఇండియా అంబేద్కర్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, ఆలయ ఫౌండేషన్ సభ్యులు ఇంగ్లీష్ వెంకన్న, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం పాలకుర్తి మండల అధ్యక్షులు ముల్కాల అశోక్, యువజన సంఘం నాయకులు కొంకటి కనకరాజు, కొంకటి సిద్ధార్థ తదితరులున్నారు.

# బిజెపి-బిఆర్ఎస్‌ల ఒప్పందమే కాంగ్రెస్ పార్టీపై నిందారోపణలు

- టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డిపై ఆరోపణలు ఖండించారు
- బిజెపి ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి
- దమ్ముంటే ఇప్పుడు రాజీనామా చేసి, మళ్లీ గెలవాలని ఛాలెంజ్
- పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ డిమాండ్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** బిజెపి-బిఆర్ఎస్ పార్టీల లోపాయికారి ఒప్పందం ప్రకారమే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డిపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ వ్యాఖ్యానించారు. టిపిసిసి అధ్యక్షులు, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు రేవంత్ రెడ్డిపై నిరాధారమైన ఆరోపణలు చేసిన బిజెపి ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ బేషరతుగా క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం నాడు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీపై వస్తున్న ఆరోపణలు నిశితంగా ఖండించారు. మునుగోడు ఉప ఎన్నికలలో బిజెపి నాయకులు ఈటెల రాజేందర్ ఆరోపణలు చేసినట్లు తమ పార్టీ నేత రేవంత్ రెడ్డి ఏ రాజకీయ పార్టీ నుంచి కోట్లాది రూపాయలు తీసుకోలేదని, ఇందుకోసం బహిరంగ నిరూపణ కోసం తమ నాయకులు రేవంత్ రెడ్డి హైదరాబాద్ చార్మినార్ వద్ద గల భాగ్యలక్ష్మి ఆలయానికి వచ్చి ప్రమాణం చేయడమే నిదర్శనమని ఆయన తెలిపారు. రాజేందర్ చేసిన ఆరోపణలు వాస్తవమే అయితే గుడికి పోయి ఎందుకు ప్రమాణం చేయడం లేదని మక్కాన్‌సింగ్ నిలదీశారు. అప్పుడే ఏదో కెసిఆర్‌పై ఉన్న వ్యతిరేకతను తోడు బిసి ప్రజలను మధ్య పెట్టి రాజేందర్ గెలిచారని, దమ్ముంటే ఇప్పుడు రాజీనామా చేసి హుజూరాబాద్ నుంచి బిజెపి ఎమ్మెల్యేగా గెలవాలని మక్కాన్‌సింగ్ సవాలు చేశారు. దేశంలో భాజాపా, రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీలు అవినీతిని బయట పెడుతున్న కాంగ్రెస్ పార్టీని బిజెపి-బిఆర్ఎస్ పార్టీలు లోపాయికారి ఒప్పందం ప్రకారం టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డిపై అసత్య ఆరోపణలు చేయడాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. బిజెపి ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ మాటలలో నిజాయితీ ఉంటే చార్మినార్ దగ్గర భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయానికి వచ్చి మాట ప్రకారం ప్రమాణం చేయాలని, లేకుంటే ప్రజల ఆగ్రహానికి భాజాపా తగిఅన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ హెచ్చరించారు. ఇక విలేకరుల సమావేశంలో పాల్గొన్న మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ ఈ రోజు అమ్మవారి ఆలయం వద్ద ప్రమాణం చేయాలంటే అది మా సంస్కృతి కాదని ఈటెల రాజేందర్ అనడాన్ని ఆయన తప్పు పట్టారు. అసలు ఈ గుడుల ప్రమాణాల సంస్కృతి తీసుకు వచ్చిందే బిజెపి అని ఆయన గుర్తు చేశారు. ఇంకా ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, నాయకులు ముస్తాఫా, గాదం నందు, పెద్దెల్లి ప్రకాష్, కాల్వ లింగస్వామి, గట్ల రమేష్, తాళ్లపల్లి యుగేందర్, కొప్పుల శంకర్, నాయిని ఓదెలు, వీర బోయిన రవి యాదవ్, చుక్కల శ్రీనివాస్, నజీమోద్దిన్, నాజీం, విజయ్, సతీష్, ప్రవీణ్, అశోక్ తదితరులున్నారు.

# మల్యాలలో బట్టల దుకాణంలో భారీ అగ్ని ప్రమాదం

- కాలి బూడిదైన బట్టలు రూ. 20 లక్షల నష్టం
- పట్టపగలు కావడంతో తప్పిన ప్రాణనష్టం

**మల్యాల, ప్రభాత వార్త:** మల్యాల మండల కేంద్రంలో పట్టపగలే భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. స్థానిక కేడీసీసీ బ్యాంక్ వెళ్లేదారిలోని తాటిపాముల మోహన్ కు చెందిన నటరాజ్ క్లాత్ స్టోర్స్‌లో అగ్ని ప్రమాదం సంభవించింది. ఆదివారం కావడంతో దుకాణం మూసి ఉంచగా అందులో నుండి పొగలు రావడం గమనించడం వల్ల కొంత మేరకు మంటలు వ్యాపించకుండా అదుపులో ఉన్నప్పటికీ ఈ సంఘటనలో షాపులో సుమారు 20 లక్షల విలువ చేసే బట్టలు అగ్నికి ఆహుతి అయ్యాయి. వేసవి ఎండలు తీవ్రత మూలంగా దుకాణంలో ఒక్కసారిగా మంటలు చెలరేగి పొగలు వ్యాపించడంతో స్థానికులు ఉలిక్కిపడ్డారు. అయితే సదరు షాపు యజమాని పై అంతస్తులోనే ఉండగా అతనికి సమాచారం అందించడంతో అప్రమత్తమైన ఇంటి నుండి బయటకు పరిగెత్తారు. కాగా స్థానికులు మంటలు ఆపేందుకు ప్రయత్నించినప్పటికీ అదుపులోకి రాకపోవడం వల్ల జగిత్యాల ఫైర్ స్టేషన్ కి సమాచారం అందించగా ఫైర్ ఇంజన్ మంటలను అదుపులోకి తీసుకువచ్చింది. కాగా ఈ ప్రమాదం జరిగిన షాపు ఇరువైపులా కేడీసీసీ బ్యాంక్‌తో పాటు అంగడి బజార్ నడిబొడ్డున ఉన్నందున ఇదే ప్రమాదం రాత్రివేళ జరిగితే పెద్ద ఎత్తున ఆస్తి నష్టం తో పాటు ప్రాణనష్టం కూడా భారీగా జరిగేదని, ప్రమాదం పట్టపగలే జరగడం వల్ల స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే ఈ సంఘటనకు షార్ట్‌సర్క్యూట్ కారణమని అనుమానిస్తున్నారు. సంఘటన స్థలానికి మల్యాల మేజర్ పంచాయతీ సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్, జడ్పీటీసీ కొండపలకల రామ్ మోహన్ రావు, పోలీసులు, విద్యుత్ అధికారులు వచ్చి సంఘటన వివరాలను తెలుసుకున్నారు.



# రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**హుజూరాబాద్, ప్రభాతవార్త :** టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసనగా బిజెపి నాయకులు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆదివారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు గంగిశెట్టి రాజు మాట్లాడుతూ... నీ అమ్మ అని దుర్భాషలాడి మహిళను కించ పరిచే విధంగా మాట్లాడిన రేవంత్‌రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళను కించపరిచే విధంగా మాట్లడడం రేవంత్‌రెడ్డి స్థాయి తగదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు రాముల కుమార్, నాయకులు నల్ల సుమర్, శశిధర్, తిప్పబత్తిని రాజు, తూర్పాటి రాజు, యాళ్ల సంజీవరెడ్డి, సబ్బని రమేష్, గడ్డం సమ్మయ్య, శాంత కుమార్, కొలిపాక శ్రీనివాస్, తూముల శ్రీనివాస్, పోతుల సంజీవ్, చంద్రగిరి కుమార్, కందుల సందీప్, రాజు, నల్ల అజయ్, సిరిపాటి వేణు, అంజి, అంకతి వాసు, బొరగాల సారయ్య, చైతన్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 25న బిఆర్ఎస్ నియోజక వర్గ ప్రతినిధుల సభ

- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఈ నెల 25న గోదావరిఖని జిఎం కాలనీ గ్రౌండ్‌లో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం, నియోజక వర్గ ప్రతినిధుల సభ నిర్వహించడం జరుగుతుందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తెలిపారు. ఎన్టీపీసీ ఏరియాలోని ఆర్ఆర్ గార్డెన్స్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అనంతరం జిఎం కాలనీ గ్రౌండ్ సభాస్థలిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్‌గా మారిన తరువాత రామగుండం నియోజక వర్గంలో మొదటి సారిగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం, నియోజక వర్గ సభను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆ రోజు ఉదయం 9గంటలకే గులాబీ సైనికులు సభ స్థలంకు చేరుకోవాలని, దాదాపు 3వేల పైచిలుకు ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. సభకు జిల్లా ఇన్‌ఛార్జి ఎర్రోళ్ల శ్రీనివాస్, మంత్రి కొప్పుల ఈశ్వర్, జడ్పీ ఛైర్మన్ పుట్ట మధుకర్, ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు పాముకుంట్ల భాస్కర్, కొమ్ము వేణు, ఎన్.వి.రమణారెడ్డి, సాగంటి శంకర్, కో ఆప్షన్ సభ్యులు వంగ శ్రీనివాస్ గౌడ్, చెరుకు బుచ్చిరెడ్డి, నాయకులు పిటి.స్వామి, పర్లపల్లి రవి, నారాయణ దాసు మారుతి, తోడేటి శంకర్ గౌడ్, మాదాసు రామ్మూర్తి, బొడ్డు రవీందర్, జెవి రాజు, దీటి బాలరాజు, నడిపల్లి మురళీధర్ రావు, మండ రమేష్ గౌడ్, నూతి తిరుపతి, చెలుకలపల్లి శ్రీనివాస్ తదితరులున్నారు.

# జోరుగా జూదం

- పేకాటతో బతుకులు రోడ్డు పాలవుతున్నాయి
- చెడిపోతున్న యువత - పట్టించుకోని అధికారులు

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** మెట్‌పల్లి పట్టణ పరిధిలో నేరాలు తగ్గుముఖం పడుతున్న పేకాట, బెట్టింగుల జోరు తగ్గడం లేదు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఆలోచనతో ఉన్న కొందరు వీటికి బానిసలవుతున్నారు. పోలీసు ఉన్నతాధికారుల పటిష్టమైన నిఘా ప్రణాళిక లేకపోవడంతో మెట్‌పల్లి డివిజన్ పరిధిలో ఇటువంటి కార్యకలాపాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. ముఖ్యంగా పోలీసు ఉన్నతాధికారులు మెట్‌పల్లి డివిజన్ పరిధిలో పేకాట, బెట్టింగ్ లాంఠ కార్యకలాపాలను నియంత్రించాలని ఆదేశాలు జారీ చేస్తున్నా వాటిని నియంత్రించాల్సిన కింది స్థాయి సిబ్బంది పట్టించుకోకపోవడంతో అవి జోరందుకుంటున్నాయి. పట్టణ కేంద్రంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో పేకాట ఆడే వారి కోసం గాలిస్తూ వారికి ఎర వేస్తున్నారు. గతంలో పేకాట ఆడేందుకు ఇతర ప్రాంతాలకు వెళ్లే ఔత్సాహికులు ప్రస్తుతం శివారు కాలనీలతో పాటు పట్టణ నడిబొడ్డున ఆడుతున్నారు. ఈ ఆటకు హద్దు అదుపు లేకపోవడంతో సామాన్య ప్రజలతో పాటు ప్రజలను కాపాడాల్సిన ప్రజాప్రతినిధులు సైతం దీనిపై ఆసక్తి చూపుతున్నారు. సామాన్య ప్రజతో ప్రజాప్రతినిధులు పేకాట ఆడటం ఏమిటని ప్రజలు నవ్వుకునేలా చేస్తుంది వీరి వైఖరి. గతంలో కూడా పేకాట ఆడుతూ ప్రజాప్రతినిధులు దొరికిన సంఘటనలు సైతం ఉన్నాయి. మెట్‌పల్లి పట్టణంలో ముఖ్యంగా హైపై ఇళ్లల్లో పేకాట జోరుగా సాగుతున్నట్లు సమాచారం లేక పోలీసులు ఆ దిశగా అడుగులు వేయడానికి జంకుతున్నారు. పేకాట నిర్వహిస్తున్న వారు పోలీసులకు దొరికిన కఠినమైన చర్యలు లేకపోవడంతో వారు ఇలా వెళ్లి అలా వస్తున్నారు. పేకాట నిర్వహించే వారు యువతను తప్పు దారుల్లో నడిపిస్తూ సమాజానికి నష్టం కల్గిస్తున్నారు. యువత చెడు మార్గం వైపు ప్రయాణించకుండా కాపాడాల్సిన బాధ్యత సంబంధితాధికారులకు ఉందని పేకాట నిర్వహిస్తున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని డివిజన్ ప్రజలు కోరుతున్నారు.

# కార్పొరేటర్‌ను పరామర్శించిన రవీందర్ సింగ్

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** కార్పొరేటర్ పెద్దపల్లి జితేందర్ తండ్రి కరీంనగర్ పట్టణ గంగ పుత్ర సంఘం అధ్యక్షుడు పెద్దపల్లి దేవేందర్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఆదివారం కరీంనగర్ జ్యోతినగర్ ప్రాంతంలో నివాసం ఉంటున్న వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ ఛైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ పరామర్శించారు. అనంతరం నగరంలోని రాంనగర్ ప్రాంతానికి చెందిన సీనియర్ నాయకుడు తెలంగాణ ఉద్యమకారుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను కూడా ఆయన పరామర్శించారు. రవీందర్ సింగ్ వెంట మాజీ కార్పొరేటర్ పెద్దపల్లి రవీందర్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరి ప్రసాద్, దండబోయిన రాము తదితరులు పాల్గొన్నారు.



# అన్ని వర్గాల అభ్యున్నతికి పాటుపడిన బసవేశ్వరుడు

**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి**




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అన్ని వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహానుభావుడు బసవేశ్వరుడని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. జిల్లా వీరశైవ సమాజం ఆధ్వర్యంలో జగిత్యాల బసవ కూడలి వద్ద ఏర్పాటు చేసి శ్రీ మహాత్మా బసవేశ్వర 890 జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జెడ్పి చైంపర్సన్ దావ వసంతసురేష్‌తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అనంతరం ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ స్ఫూర్తి మహాత్మా బసవేశ్వరుడని అన్నారు.జిల్లాలో బసవ కూడలి చాలా ముఖ్యమైనదిగా మారబోతోందన్నారు. మెడికల్ కాలేజికి నలువైపులా వెళ్లే రహదారుల అభివృద్ధిలో భాగంగా రూ.11 కోట్లతో నటరాజ్ చౌరస్తా,బసవ కూడలి నుండి బిటి రోడ్డు పనులు ప్రారంభం కానున్నాయన్నారు.బసవ కూడలి వద్ద ఒక ఐల్యాండ్ ఏర్పాటు ద్వారా సుందరీకరణ పనులు చేస్తామని సంజయ్‌కుమార్ వెల్లడించారు.

అనంతరం జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత జగిత్యాల పట్టణం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, బిజెపి జగిత్యాల ఇంచార్జి ముదిగంటి రవీంధర్‌రెడ్డి,కౌన్సిలర్ జంబర్తి రాజ్‌కుమార్,కౌన్సిలర్లు పంబాల రామ్‌కుమార్,కూతురు రాజేష్, గుర్రం రాము,నాయకులు వల్లేపు మొగిలి,ఆడువాల లక్ష్మణ్, చందా పృథ్వి,కొలగాని సత్యం, రామ్మోహన్‌రావు,అరుముల్ల పవన్, బండారి విజయ్,గుమ్ముల అంజయ్య, దుమాల రాజ్‌కుమార్, శెట్టి శ్రీనివాస్, అరిఫ్, మహేష్, దేవయ్య,సాయి,శ్రీనివాస్‌రావు,భాస్కర్‌రావు,రాకేష్ పాల్గొన్నారు.

**బసవేశ్వరుడు అభ్యుదయ వాది....**

కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

బసవేశ్వరుడు సమాజంలో కుల వ్యవస్థను, వర్ణభేధాలను, లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది అని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం జగిత్యాల పట్టణంలోని బసవేశ్వర స్వామి కూడలి వద్ద వీరశైవ సమాజం ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో కుల,వర్ణ,లింగ బేధాలు లేవని,అందరం సమానమేనని ఎనిమిది వందల సంవత్సరాల క్రితమే చాటి చెప్పారని తెలిపారు.లింగాయత ధర్మం స్థాపించారని అన్నారు.ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరినాగభూషణం,మాజీ కౌన్సిలర్ గాజుల రాజేంధర్, నాయకులు కమటాల శ్రీనివాస్,కంది కైలాసం,నాగేంద్రం,శివకుమార్,శ్రీధర్,రాజేశ్,సిద్దాంతి మల్లికార్జున్, కిరణ్,చరణ్,నిరంజన్,రాజేశం,కంది శివ తదితరులు పాల్గొన్నారు.

**బసవేశ్వర స్వామి జయంతి వేడుకల్లో పాల్గొన్న**

మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణిమహాత్మా బసవేశ్వర మహారాజ్ 890వ జయంతి సందర్బంగా స్థానిక వాణినగర్‌లోని బసవ కూడలిలోని శ్రీ బసవేశ్వర మహరాజ్ విగ్రహానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా.భోగ శ్రావణిప్రవీణ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రంగు గోపాల్,బిజెపి జగిత్యాల పట్టణ జనరల్ సెక్రెటరీ సిరికొండ రాజన్న,జగిత్యాల మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు పత్తి రామేశ్వరి,జగిత్యాల పట్టణ మహిళా మోర్చా అ ధ్యక్షురాలు మమత, జగిత్యాల పట్టణ మహిళా మోర్చా ఉపాధ్యాక్షురాలు పుష్ప,పూరెళ్ల ప్రశాంతి,వీరశైవ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువత మేలుకో గంజాయి మానుకో

**ఫ్లెక్సీలతో సారంగాపూర్ పోలీసుల ప్రచారం**

సారంగాపూర్,ప్రభాతవార్త :




యువత మేలుకో గంజాయి మానుకో అనే ప్లెక్సీని ఆటోలకు అమర్చి ఆదివారం సారంగాపూర్ మండల పోలీస్ స్టేషన్‌లో మైక్‌లతో పాటు నెల రోజులుగా ప్రచారం నిర్వహించనున్నట్లు ఎస్సై మనోహర్‌రావు తెలిపారు.గంజాయి మత్తులో యువత అనే కథనం వార్త జాతీయ తెలుగు దినపత్రికలో ఈనెల 21న ప్రచురితం కాగా జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ స్పందించారు.జిల్లా పోలీస్ యంత్రాంగం యువత మేలుకో గంజాయి మానుకో అని సాగు,రవాణా,నిలు,విక్రయం,వినియోగం,చట్టరీత్యా నేరం అని మరో ఐదు సూక్తులతో ఫ్లెక్సీ తయారుచేశారు.అన్ని మండలాల ఎస్సైలకు నెలరోజులు ప్రచారం చేయాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్బంగా మండల ఎస్సై మనోహర్‌రావు ఆధ్వర్యంలో ఫ్లెక్సీ ఆటోలతో ఏర్పాటు చేసి ప్రచారంను మండలంలో ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు,వెంకటయ్య,ఆంజనేయులు,రవి,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు మృతి చెందిన గీత కార్మికునికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం కొండగట్టు వద్ద శనివారం సాయంత్రం కురిసిన అకాల వర్షంతో తాటిచెట్టు పై పిడుగు పడిన సంఘటనలో ముత్యంపేట గ్రామానికి చెందిన ముత్యం మల్లేశం అనే గీత కార్మికుడు మృతి చెందగా ఆదివారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్, ముత్యంపేట సర్పంచ్ బద్ధం తిరుపతి రెడ్డి, జడ్పిటిసి రామ్ మోహన్ రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు సుదర్శన్, టిఆర్ఎస్ అధ్యక్షులు జనగం శ్రీనివాస్‌లు పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంతేకాకుండా జిల్లా గ్రంథాల సంస్థ అధ్యక్షులు, జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్, మల్యాల మాజీ ఉప సర్పంచ్ మంద తిరుపతి గౌడ్, యువజన కాంగ్రెస్ ఇంచార్జీ ముత్యపు శంకర్, అడ్వకేట్ పంజాల లక్ష్మి నారాయణ, టిఆర్ఎస్ నాయకులు గుర్రం మల్లేశం, మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్, గీత కార్మిక సంఘం నాయకులు బుర్ర ఆంజనేయులు, వొల్లాల అంజయ్య, ఉప సర్పంచ్ కొండబత్తిని త్రినాథ్ లు పిడుగుపాటుకు గురైన మల్లేశం మృతి పట్ల నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

## క్రాంతిని పరామర్శించిన సుగుణాకర్‌రావు



మానకొండూర్, ప్రభాతవార్త :

మండలంలోని పచ్చునూర్ గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు ఆరెపల్లి క్రాంతి కుమార్ తండ్రి రాజీరు అనారోగ్యంతో మృతిచెందారు. ఆదివారం బీజేపీ జాతీయ నాయకుడు పొలసాని సుగుణాకర్‌రావు, దళిత లేబర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొంకూరి కైలాసం క్రాంతి కుమార్ ను వారి కుటుంబాన్ని సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో అలువాల శంకరయ్య, జనగామ జనార్థన్, కండె కర్ణాకర్, రాజయ్య లు పాల్గొన్నారు.

## కొండపల్కల్లో సీఎం కేసీఆర్ పెళ్లిరోజు వేడుకలు



మానకొండూర్,ప్రభాతవార్త :

మండలంలోని కొండపల్కల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ముఖ్యమంత్రి కేసీఆర్ పెండ్లి రోజు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేపట్టారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం కన్వీనర్ కడారి ప్రభాకర్ యూత్ మండల అధ్యక్షుడు కడప శ్రీనివాస్ మహిళా సంఘం మండల అధ్యక్షురాలు బొంగోని రేణుకగౌడ్, గౌడ సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నల్గొండ తిరుపతిగౌడ్, గణపతిరెడ్డి, బండి సంపత్, ధర్పల్లి సంపత్, తోట రమేష్, కొలిపాక రాయమల్లు, అంతగిరి ప్రశాంత్, కొలిపాక రాజయ్య, టీఆర్ఎస్ కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

## నూతన వస్త్రాలంకరణ వేడుకల్లో. ఎమ్మెల్యే రసమయి, జీవీఆర్



మానకొండూర్,ప్రభాతవార్త :

మండలంలోని ముంజంపల్లి గ్రామానికి చెందిన కైరి రజిత –తిరుపతిగౌడ్(ఎమ్మెల్యే పీఆర్వో),కూతురు శ్రీనిధి నూతన వస్త్రాలంకరణ వేడుకలను ఆదివారం కేఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ వేడుకల్లో రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ రసమయి బాలకిషన్, సుడా చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణారావు పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసీ లు శేఖర్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ రామంచ గోపాల్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, పడాల శంకరయ్య, మండల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈటెల దిష్టిబొమ్మ దహనం

**- పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి పిలుపు మేరకు స్థానిక గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో యువజన కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షులు కౌటం సతీష్ ఆధ్వర్యంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ దిష్టిబొమ్మను ఆదివారం దహనం చేశారు. ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుని మాన్యాల భూముల్ని కబ్జా చేసిన ఈటెల రాజేందర్‌ను టిఆర్ఎస్ పార్టీ సస్పెండ్ చేసిన అనంతరం తన భూకబ్జాల నుంచి, అక్రమ కోళ్ల ఫారాల నిర్వహణ నుంచి తప్పించుకునేందుకు బిజెపి పార్టీలో చేరి, నేటి వరకు తనకు బిజెపి పార్టీలో ఎటువంటి ప్రాధాన్యత లేదని అయోమయంలో ఉన్న పరిస్థితుల్లో ఇవాళ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఎప్పటికప్పుడు ప్రజల పక్షాన ప్రతిపక్ష హోదాలో కొట్లాడుతున్న టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డిపై నిరూపణ లేని, అర్ధరహితమైన వ్యాఖ్యలు చేయడాన్ని ఆయన ఖండించారు. రేవంత్ రెడ్డి విసిరిన సవాలుకు భయపడి రాకుండా దాక్కున్న ఈటెల రాజేందర్ తాను మాట్లాడిన అసత్యపు ఆరోపణలను వెంటనే వెనక్కి తీసుకొని ముక్కు నేలకు రాస్తూ బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్పొరేటర్లు కాల్వ లింగస్వామి, మహంకాళి స్వామి, ఎండి.ముస్తాఫా, గాదం విజయానంద్, తేజస్వి ప్రకాష్, గట్ల రమేష , తాళ్లపల్లి యుగేందర్, నజీముద్దీన్, చుక్కల శ్రీనివాస్, నాయిని ఓదెలు, కొప్పుల శంకర్, వీరబోయిన రవి యాదవ్, యాకుబ్, దూళికట్ట సతీష్, నజీం, పీక అరుణ్, మెంటం ఉదయ్, కనుకుంట్ల అశోక్, విజయ్, కల్వల రంజిత్, మాదరబోయిన కిరణ్, గంగ మల్లేష్, గాదం శాంతి, ఉప్పరపల్లి లక్ష్మయ్య, పీక శివ, సిరిపురం మహేష్ తదితరులున్నారు.

# జిల్లాలో భట్టి విక్రమార్క పాదయాత్ర సక్సెస్

**- జిల్లాలో మూడు నియోజక వర్గాలలో కాంగ్రెస్ పార్టీదే విజయం**

**- తరలివచ్చిన ప్రజలకు ధన్యవాదాలు**

**- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలను క్షేత్ర స్థాయిలో తెలుసుకునేందుకు రాష్ట్ర సిఎల్‌పి నాయకులు భట్టి విక్రమార్క పాదయాత్ర విజయవంతం అయిందని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ అన్నారు. ప్రజల ఉత్సాహం చూస్తుంటే జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజక వర్గాలలో కూడా మూడు కాంగ్రెస్ పార్టీ అధిక మెజారిటీతో గెలుపొందుతుందన్న ధీమాను ఆయన వ్యక్తం చేశారు. ఎర్రటి ఎండలో ఎక్కడ పాదయాత్ర జరిగిన ఆ గ్రామంలో ప్రజలు వచ్చి వారు ఎదుర్కొంటున్న సమస్యలను భట్టి విక్రమార్క ఎంతో ఓపికతో తెలిపారని ఆయన వివరించారు. ఎన్నో కష్ట నష్టాలను ఎదుర్కొని వచ్చి తమ పార్టీ కార్యకర్తలకు, సామాన్య ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు వారి సమస్యలతోపాటు వారి అభిమానాన్ని చాటారని ఆయన తెలిపారు. ఈ ఎనిమిది తొమ్మిది సంవత్సరాల కాలంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజానేత భట్టి విక్రమార్కకు తెలియజేయడం నిజానికి వారి అభిమానం చాటుకున్నారని, వారి అభిమానానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# మున్నూరు కాపులు ఐక్యంగా ముందుకు సాగాలి

**- రూ.5వేల కోట్లతో కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి**

**- జిల్లా అధ్యక్షులు అమిరిశెట్టి రామస్వామి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



మున్నూరు కాపులంతా ఐక్యంగా ముందుకు సాగాలని మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు అమిరిశెట్టి రామస్వామి పిలుపు నిచ్చారు. పెద్దపల్లి అమర్ చంద్ కల్యాణ మండపంలో ఆదివారం జిల్లా మున్నూరు కాపుల ఆత్మీయ సన్మాన సభ నిర్వహించారు. ముందుగా ఆయన మాట్లాడుతూ ఐక్యతతోనే మున్నూరు కాపులకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని అన్నారు. రూ. 5వేల కోట్లతో ప్రత్యేక మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఇటీవల నూతనంగా నియామకమైన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉనుకొండ శ్రీధర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతపండు మల్లేష్‌లను ఆత్మీయంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు మల్క రామస్వామి, ఆకుల స్వామి వివేక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు భోగి బాలరాజ్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు మల్క రాజేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి తూముల శ్రీనివాస్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ జడల సురేందర్, ఉనుకొండ సునీల్, తూముల సుభాష్, కొమిరిశెట్టి కనకయ్య, పూదరి శ్రీనివాస్, పూదరి మహేందర్ తదితరులున్నారు.

# అంధకారంలో సీతంపేట ఎస్సీ కాలనీ

**- పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు**

**- ఇబ్బందులు పడుతున్న ప్రజలు**

ముత్తారం, ప్రభాతవార్త.

శనివారం గాలి వాన బీభత్సానికి ముత్తారం మండలం సీతంపేట గ్రామంలోని ఎస్సీ కాలనీలో విద్యుత్ స్తంభ విరిగి పడింది. దీంతో కాలనీవాసులు అంధకారంలో మగ్గుతున్నారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం మూలంగా ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్ స్తంభం విరిగిపడిపోయిందని, వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని గ్రామ సర్పంచ్ పులిపాక నగేష్ విద్యుత్ శాఖ ఎఇకి సమాచారం ఇచ్చి ఇంత వరకు చర్యలు తీసుకోలేదని తెలిపారు. తాను దళిత సర్పంచ్‌ననే వారు వివక్ష చూపుతున్నారని అన్నారు. వెంటనే విద్యుత్ శాఖ అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని హెచ్చరించారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని అమ్ముకోవాలి

**- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన ధరకు అమ్ముకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని సుద్దాల, కొదురుపాక, కనుకుల గ్రామాల్లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. రైతుల కొరకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆర్థిక ఎదిగేందుకు తోడ్పాటు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమితి జిల్లా అధ్యక్షుడు కాసర్ల అనంత రెడ్డి, ఎంపిపి పొన్నమనేని బాలాజీ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర మౌనిక శ్రీనివాస్, సింగల్ విండో చైర్మన్‌లు గడ్డం మహిపాల్ రెడ్డి, దేవరనేని మోహన్ రావు, కోట వీణ, రాజమల్లారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, రైతులున్నారు.




# బసవేశ్వరుని ఆశయాలు అందరికీ ఆదర్శనీయం

**- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



బసవేశ్వరుని ఆశయాలు మనందరికీ ఆదర్శనీయమని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. ఆదివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన బసవేశ్వరుని జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి పాల్గొని, జ్యోతి ప్రజల్వన చేసి,బసవేశ్వర చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. హైందవమత్నాఇన్న సంస్కరించిన ప్రముఖులలో బసవేశ్వరుడు ఒక్కరని, ప్రజలంతా విశ్వగురువు అని పిలుస్తారని, బసవేశ్వరుడు కుల వ్యవస్థ, వర్ణ బేధం, లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించారని ఎమ్మెల్యే అన్నారు. మహానీయుని బోధనలు ప్రజలంతా పాటించాలని, మంచి మార్గంలో నడవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఓదెల జడ్పిటిసి గంట రాములు, ఇన్‌ఛార్జి అధికారి నాగలేశ్వర్, కలెక్టరేట్ ఎఒ కెవై ప్రసాద్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్, ప్రజా ప్రతినిధులు, వివిధ బిసి సంఘ నాయకులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# ఫిట్ కమిటీ నాయకుల పరిచయం

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2వ ఇంక్లయిన్ మెనేజర్‌కు బిఎంఎస్ యూనియన్ ఫిట్ కమిటీ నాయకులను ఆదివారం పరిచయం చేశారు. బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, ఆర్జీ 1 ఉపాధ్యక్షులు ఆకుల హరిన్, డివిజన్ కార్యదర్శి వై.కోటయ్య, కేంద్ర కమిటీ సభ్యులు మాదాసి రవీందర్‌లు హాజరై ఈ సందర్భంగా మెనేజర్‌కు ఫిట్ కమిటీని పరిచయం చేశారు. కార్యక్రమంలో పెంచాల వెంకటస్వామి, జెల్ల తిరుపతి, కార్యనిర్వహణ కార్యదర్శులు ఆకుల కోటేష్, పింగిలి అజయ్ ఉన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్‌కు ఘన సన్మానం

ముత్తారం (కమాన్‌పూర్), ప్రభాతవార్త.



కమాన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి రాజలింగు, వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మిమల్లు, డైరెక్టర్ పెండ్లి నారాయణలను కమాన్‌పూర్ ఎంపిపి రాచకొండ లక్ష్మి రవి దంపతులు ఆదివారం శాలువాలతో సత్కరించి, ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్ రెడ్డి, వైస్ ఎంపిపి ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, సర్పంచ్‌లు ఆకుల ఓదెలు, తాటికొండ శంకర్, బొల్లపల్లి శంకర్ గౌడ్, రైతు బంధు సమితి గుండారం కన్వీనర్ బొల్లపల్లి శంకర్ గౌడ్‌తోపాటు బిఆర్ఎస్ నాయకులున్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

**- తెలంగాణ రైతు సంఘం కరీంనగర్ జిల్లా కమిటి సభ్యులు చెల్పూరి రాములు**



**జమ్మికుంట, ప్రభాత వార్త:**
వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించి రైతాంగం ఇబ్బందులు లేకుండా కొనుగోళ్ళు వేగవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం కరీంనగర్ జిల్లా కమిటి సభ్యులు చెల్పూరి రాములు అన్నారు. ఆదివారం అంకుషాపూర్ లో వరి ధాన్యం కల్లాలను సందర్శించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ.... గత పదిహేను రోజుల నుండి ధాన్యం దిగుబడి వస్తుందని కల్లాల కోసం దీనంగా ఎదురుచూస్తున్నారన్నారు. కొంత మంది రైతులు సమయానికి కొనుగోలు సెంటర్లు ప్రారంభించకపోవడం మూలంగా నేరుగా దళారీల ద్వారా ధాన్యం తక్కువ ధరకు అమ్ముకుంటున్నారన్నారు. తద్వారా జిల్లాలోని రైతాంగం కోట్లాది రూపాయలు నష్టపోయే అవకాశం ఉందన్నారు. కొనుగోలు సెంటర్లలో టెంట్లు, మంచినీటి సౌకర్యం, గన్ని సంచులు, టార్పాలిన్ కవర్లు, సుతిల్ దారం అందుబాటులో ఉంచాలన్నారు. రాత్రి కురిసిన అకాల వర్షానికి రైతాంగం టార్పాలిన్ కవర్లు అందుబాటులో లేకపోయేసరికి రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొవడం జరిగిందని తెలిపారు. వెంటనే ప్రభుత్వ యంత్రాంగం జిల్లాలో 353 కొనుగోలు సెంటర్లు ప్రారంభించాల్సి ఉండగా కేవలం కొన్ని సెంటర్లు మాత్రమే ప్రారంభించారన్నారు. ఈ రబీ సీజన్‌లో జిల్లాలో వరి రైతులు ఇబ్బంది పడకుండా ప్రభుత్వం ద్వారా నేరుగా కొనుగోలు సెంటర్లు వెంటనే ప్రారంభించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు బాసిర సంపత్ రావు, రైతులు సామంతుల రమేష్, చేలిక తిరుపతి, ఒరువాల అనిల్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా వల్లాల క్రిష్ణహరి



**చొప్పదండి ప్రభాతవార్త:**
చొప్పదండి పట్టణానికి చెందిన పద్మశాలి సంఘం నాయకులు మాజీ ఎంపిపి వల్లాల క్రిష్ణహరి తెలంగాణ ప్రాంతపద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియామకం అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అద్యక్షులు మచ్చ ప్రభాకర్ రావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమర్తి మురళి నియామక పత్రాన్ని అందజేశారు. ఈసందర్బంగా క్రిష్ణహరి మాట్లాడుతూ పద్మశాలి సంక్షేమం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్బంగా జిల్లా పద్మశాలి సంఘం అద్యక్షులు సత్యం గౌరవ అద్యక్షులు వాసాల రమేష్, అలుస భద్రయ్య, ఒడ్నాలరవీందర్ వాసు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తాం



**రామడుగు ప్రభాతవార్త:**
ప్రకృతి వైపరిత్యాల మూలంగా తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ఇందులో ఎలాంటి అపోహాలు గుర్తై రైతులుఅధైర్య పడవద్దని గోపాల్‌రావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్ మామిడి తిరుపతి పేర్కొన్నారు. చొప్పదండి ఎమ్మెల్యే సుంకెరవిశంకర్ ఆదేశాల మేరకు అకాల వర్షాల కారణంగా అదివారం మార్కెట్ యార్డులో రైతులు పోసిన ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్బంగా మామిడి తిరుపతి మాట్లాడుతూ తడిసిన ప్రతి గింజనుప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు ఆందోళన చెందవద్దని మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ చాడ ప్రభాకర్ రెడ్డి, డైరెక్టర్లు ఎంపిటిసిల ఫోరం మండల అద్యక్షులు ఎడవెల్లి నరేందర్ రెడ్డి, బిఆర్ఎస్‌వై నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పైండ్ల శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు.

## అకాల వర్షం.. అపార నష్టం

**- కొనుగోలు కేంద్రాలు తెరవకనే నష్టపోయామంటున్న రైతులు**

**- సీఎల్పీ నేత భట్టి విక్రమార్కతో మడిపల్లి రైతు గోడు**



**జమ్మికుంట, ప్రభాత వార్త:**
శనివారం రాత్రి కురిసిన అకాల వర్షానికి రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట నీటిపాలైంది. పాదయాత్ర చేస్తున్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క తో మడిపల్లి రైతులు తమ గోడు వెల్లబోసుకున్నారు. మడిపల్లి గ్రామానికి చెందిన రైతు నేరేళ్ళ వెంకన్న తన 14 ఎకరాల్లో వేసిన పంటంతా నష్టపోయామని దాదాపు 450 బస్తాల ధాన్యం మొత్తం తడిసిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం వస్తుందని ముందుగానే పర్దాలు కప్పినా నీళ్ళు ధాన్యంలోకి వచ్చి చేరాయని అన్నారు. ధాన్యం మొత్తం తడిసిపోయిందని కొనుగోలు కేంద్రాలు తెరవక పోవడం వల్లే మేమంతా నష్టపోవాల్సి వచ్చిందంటూ రైతు నేరేళ్ళ వెంకన్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ముందు వాపోయాడు. రైతు చెప్పిన గోసంతా విన్న భట్టివిక్రమార్క రైతు సంక్షేమం కేవలం కాంగ్రెస్ పార్టీ వల్లే సాధ్యమని చెప్పారు. అకాల వర్షంతో నష్టపోయినా ప్రతి రైతుకు నష్టపరిహారం దక్కే వరకు పోరాటం చేస్తామని భట్టి విక్రమార్క చెప్పారు.

## ఎస్ఆర్ బేకరీ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



**జమ్మికుంట, ప్రభాత వార్త:**
మున్సిపల్ పరిధీలోని జమ్మికుంట పట్టణంలో అన్వేష్ కు చెందిన ఎస్ఆర్ బేకరీ ఆదివారం మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజజేశ్వర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా ఎస్ఆర్ బేకరీ యజమాని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, కేడిసిసి వైస్ చైర్మన్ పింగిళి రమేష్, గుంటి సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

## అకాల వడగాళ్ల వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**- ఎకరానికి 20 వేలు నష్టపరిహారం ప్రకటించాలి**

**- తక్షణమే కో ఆపరేటివ్ సోసైటిల సెంటర్లను ప్రారంభించాలి**

**- ఎఐఎఫ్‌బి డిమాండ్**



**చొప్పదండి ప్రభాతవార్త:**
మండల పరిధిలోని కురిసిన ఈదురు గాలలు వడగళ్ల వర్షానికి రైతులు అతలాకుతులమయ్యారని తీవ్రంగా నష్టపోయారని ఆల్ ఇండియా పార్వర్డ్ బ్లాక్ కరంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారిశేఖర్ ఆందోళన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని కాట్నపల్లి, మల్లన్నపల్లి, గుమ్లాపూర్ గ్రామంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ జిల్లా కమిటి సభ్యులు జి ప్రశాంత్ కుమార్, నాయకులు బద్రినేత, గజ్జెల ఆంజనేయులు, హరీష్‌లతో కలిసి సందర్శించారు. ఈ సందర్బంగా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ మాట్లాడుతూ ఈదురుగాలలు వడగాళ్ల రాళ్ల వర్షంతో ఐకెపి సెంటర్‌లో పోసిన దాన్యం తడిసి ముద్దయిందని, మామిడి కాయలు నేల రాలిపోయాయని అన్నారు. కోతకు వచ్చిన వరి రాళ్ల వర్షంతో వడ్లు పూర్తిగా రాలిపోయాయని అన్నారు. అకాల వడగాళ్ల వర్షాలతో రైతులకు తీవ్ర నష్టం జరిగిన అధికారులకుతెలిసి కూడా ఎందుకు రాలేదనిప్రశ్నించారు. తక్షణమే గ్రామాల్లో వ్యవసాయ అధికారులు మొదులుకుని జిల్లా స్థాయి అధికారుల వరకు పంట నష్టం వేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే ముఖ్యమంత్రి ప్రకటించిన సహాయం రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## చాకుంటలో దెబ్బతిన్న పంటలను సందర్శించిన బిజేపి నాయకులు



**చొప్పదండి ప్రభాతవార్త:**
మండల పరిధిలోని చాకుంట గ్రామంలో దెబ్బతిన్న పంటలను బిజేపి జిల్లా అద్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఆద్వర్యంలో పరిశీలించారు. పూర్తిగా దెబ్బతిన్న మామిడి, మిర్చి, వరి పంటలు కూరగాయల తోటలను పరిశీలించారు. ఈసందర్బంగా బిజేపి జిల్లా అద్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రైతులు అరుగాలం కష్టించ పండించిన పంట చేతికిచ్చే సమయంలో ఆకాల వర్షం వడగండ్ల వాన కారణంగా తీవ్రంగా నష్టపోయే పరిస్థితి రావడం విచారకరమని అన్నారు. ముఖ్యంగా వరి పంట, మిర్చి, మామిడి, ఖరబూజ, మొక్కజొన్న వంటి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని అన్నారు. పంట నష్టపోయే రైతులను ఆదుకునే వరకు బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని విడిచి పెట్టేది లేదని ఆయన ఈ సందర్బంగా హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అద్యక్షులు గంగిడి క్రిష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, చొప్పదండి మండల అద్యక్షులు మావురం సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యాక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ, గంగిడి వెంకటరమణారెడ్డి, మండల జనరల్ సెక్రటరీ పెద్ది వీరేశం, శక్తి కేంద్ర ఏముండ్ల రవి, ముద్దం చందు, పాలకుర్తి శ్రీకాంత్, సంబోజు వెంకటేశం, పోల్‌దాసరి కమలాకర్, సుప్పరాజు, ఎడ్ల సురేష్, పలువురు బిజేపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నదాతకు కన్నీటి గోస..

- చేతికి అందవల్సిన పంట నేలపాలు
- అకాల రాళ్ల వర్షంతో మామిడి వరి పంటకు తీవ్ర నష్టం



**చొప్పదండి ప్రభాతవార్త:** అహర్నిశలు శ్రమించే అన్న దాతకు కన్నీటి కోసమే మిగిలింది. చేతికి అందవల్సి న పంట నేలపాలు కావడంతో అన్నదాత గుండెలు అవిసేల విలపిస్తున్నారు. చొప్పదండి మండలంలో శనివారం సాయంత్రం కురిసిన అకాల వడగండ్ల వర్షానికి పంటలుతీవ్రగా నష్టపోవడంతో అన్నదాత ఆందోళనకు గురవుతున్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంతో పాటు వెదురుగట్ట, రాగంపేట, ఆర్నకొండ, మల్లన్నపల్లి, చాకుంట, గుమ్లాపూర్, తదితర గ్రామాలలో శనివారం సాయంత్రం కురిసిన అకాల వడగళ్ల వర్షానికి మామిడి తోటలు పూర్తి స్థాయిలో నష్టపోయాయి. చేతికి అందవచ్చిన మమిడి కాయ మొత్తం నెలపై రాలిపోయాయని కోతకొచ్చిన వరి పోలాలు తీవ్రమైన గాలికి వడ్లు నేలరాలిపోగా కొన్ని పోలాలు గాలి ఒత్తిడికి నేలకు ఒరిగాయని, అప్పులు చేసి పంటలు వేసిన అన్నదాత ఈ అకాల వర్షాలతో అప్పులు ఎలా కట్టేదని మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. గత కొద్ది రోజుల కిందట కొనుగోలు సెంటర్లను ప్రారంభించిన తరుణంలో రైతులు వరి దాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో పోశారు. ఈ మేరకు వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులు వరి ధాన్యాన్ని పోయడంతో ఈ అకాల వర్షానికి దాన్యం పూర్తిగా తడిసి ముద్దయి పోయిందని అన్నారు. రైతుకు మద్దతు ధర చెల్లించాలని రైతు సంఘంఅధ్యక్షులు గుర్రం రవీందర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ అకాల వర్షం గత 20 రోజుల కిందట గల నెల రోజుల కిందట కురవడంతో ఆ సమయంలో కూడా పంట నష్టం జరిగిందని అన్నారు. మళ్లీ రెండోసారి వడగళ్ల వర్షం కురవడంతో రైతు పూర్తి స్థాయిలో నష్టపోయారు. ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని కోరారు. వీటితోపాటు మొక్కజొన్న పంట కూరగాయల పంటలకు కూడా తీవ్రంగా నష్టం వాటిల్లిందని అధికారులుక్షేత్ర స్థాయిలో పంట నష్టాన్ని సర్వే చేసి ప్రభుత్వానికి నివేదించి నష్ట పరిహారం ఇప్పించాలని రైతులు కోరుతున్నారు.

## దెబ్బతిన్న పంట పోలాల రైతులను ఆదుకోవాలి



**చొప్పదండి ప్రభాతవార్త:** మండల పరిధిలోని శనివారం కురిసిన వడగళ్ల వర్షాలకు దెబ్బతిన్న పంట పోలాలను చాకుంట గ్రామంలో కాంగ్రెస్ శ్రేణులు స్థానిక రైతులతో కలిసి కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు పొన్నం ప్రభాకర్ చొప్పదండి కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సీజన్లో ఇప్పటికే రెండు సార్లు అకాల వర్షాలతో దెబ్బతిన్న రైతాంగాన్ని ఉన్న కొద్దిపాటి పంట చేతికొచ్చే సమయంలో శనివారం కురిసిన వడగళ్ల వలన వాలన ఆర్థికంగా నష్టపరచడంతో పాటు వారి ఆత్మస్థైర్యాన్ని పూర్తిగా దెబ్బతీసేలా చేసిందని అన్నారు. అరుగాలం శ్రమించి పండించిన పంట ఇలా నేలపాలు కావడం దురదృష్టకరమని అన్నారు. గతంలో చొప్పదండి నియోజకవర్గానికి విచ్చేసిన ముఖ్యమంత్రి రైతులకు ఎకరానికి పదివేల రూపాయల నష్టపరిహారం పంపిణి చేస్తామని ఇచ్చిన మాట నెల రోజులు దాటిన అమలు కాకపోవడం చూస్తుంటే రైతులపై ముఖ్యమంత్రికి ఉన్న ప్రేమను సూచిస్తుందని వెంటనే క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం పర్యటించి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలనిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండలకాంగ్రెస్ అధ్యక్షులు ఇప్పశ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ పురం రాజేశం, పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి, కౌన్సిలర్ పెరుమాండ్ల గంగయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న, జిల్లా బిసి సెల్ అద్యక్షులు పులి అంజనేయులు, రాష్ట్ర ఎస్సి సెల్ కన్వీనర్ వెన్నం రాజమల్లయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెద్ది రాజేందర్, నాయకులు గుర్రం రమేష్ గౌడ్, మావురవు రాములు, పెద్ది శ్రీనివాస్, కృష్ణారెడ్డి, పురం రవి, గాలిపెల్లి రమణయ్య, ఒదయ్య, పురం చింటు, తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

- ఉనికి కోసం రేవంత్ రెడ్డి డ్రామాలు
- రేవంత్ రెడ్డి ఈటలకు క్షమాపణ చెప్పాలి
- బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు



**జమ్మికుంట, ప్రభాత వార్త:** ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి మాట్లాడిన భాషాను ఆక్షేపిస్తూ జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు మాట్లాడుతూ... ఈటల రాజేందర్ కేసీఆర్ యొక్క విధానాన్ని తెలిపే క్రమంలో అక్రమంగా రాష్ట్ర ప్రజల యొక్క కోట్లది రూపాయల సొమ్మును దోచుకున్న సిఎం డబ్బుతో రాజ్యమేలాలని చూస్తున్నాడని, ఇటీవల జరిగిన మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేసీఆర్ 25 కోట్ల రూపాయలు ఇచ్చి సహకరించాడని ఈటల అన్నాడు తప్ప రేవంత్ రెడ్డికి కేసీఆర్ 25 కోట్లు రూపాయలు ఇచ్చాడని ఎక్కడ ఈటల రాజేందర్ అనలేదని ఈ విషయాన్ని రేవంత్ గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ రాష్ట్రానికి సిఎం కావాలని కలలు కన్న రేవంత్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు కలిసి పోటీ చేస్తాయని వారి ఆది నాయకత్వం సూచన ప్రాయంగా చెప్పడంతో కంగుతున్న రేవంత్ రెడ్డి ఏమి చేయాలో పాలుపోక, ఈటల రాజేందర్ తనను అనని మాటలను అన్నట్లుగా అపాదించుకుని నిన్న భాగ్యలక్ష్మి అమ్మవారి దేవాలయం కాడ దొంగ ప్రమాణం చేసి దొంగ ఏడుపు ఏడ్చి సానుభూతి పొందాలని చూసాడని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమకారులైన ఈటల రాజేందర్ పై రేవంత్ రెడ్డి వాడిన భాష ఆక్షేపనీయమని అన్నారు. దీనిని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. వెంటనే ఈటల కి రేవంత్ రెడ్డి భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్, పల్లపు రవి, తిరుపతి, శ్రీనివాస్, మారం తిరుపతి రెడ్డి, స్వరూప, స్వామి, అశోక్, శ్రీనివాస్, సమ్మయ్య, అశోక్, శ్రీనివాస్, సమ్మయ్య, రాకేష్, గణేష్, శ్రీనివాస్, సుధాకర్, అన్నపూర్ణ, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం



**చొప్పదండి ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాగంపేట గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన దీకొండ లక్ష్మినారాయణ, తండ్రి: నర్సయ్య ఇటీవల బ్రెన్ స్ట్రోక్ వల్ల ఆరోగ్యం క్షీణించి హస్పటల్లో 45 రోజులుగా ప్రాణాలతో పోరాడి సర్జరి కొరకై ఉన్న కాస్త భూమిని కూడా అమ్ముకుని వైద్యానికి ఖర్చు చేసిన కూడా దక్కని ప్రాణం, ఇతనికి ఇద్దరు పిల్లలు ఒక బాబు, పది నెలల చిన్నపాప ఉన్నారు. నిరుపేదలైన వీరి గురించి తెల్సుకుని మనసు చలించి వారి కుటుంబానికి రాగంపేట గ్రామానికి చెందిన కీ.శే. పేరం (వంజరి) గంగమ్మ-పేరం బక్కయ్య జ్ఞాపకర్థం వారి కుమారుడు పేరం కిషన్ తనవంతుగా ఐదువేలరూపాయాల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మామిడి లత రాజేశం, పిఏసిఎస్ డైరెక్టర్ గజ్జల శంకర్, వార్డు సభ్యులు బిఆర్ఎస్ సీనియర్ నాయకులుగసికంటి సోనియా - కుమార్, దీకొండ సురేష్,దీకొండ రమేష్, భూమయ్య, అంజయ్య, లస్మయ్య, రాయమల్లు, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేయాలి



**చొప్పదండి ప్రభాతవార్త:** పట్టణంలోని మార్కెట్ చైర్మెన్ గడ్డం చుక్కారెడ్డి ఆధ్వర్యంలో చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మండల తహసీల్దార్ జిల్లా రైస్మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డైరెక్టర్లతో సమావేశాన్ని నిర్వహించి తడిసిన దాన్యాన్ని త్వరగా కొనేవిధంగా ఏర్పాట్లు చేసి రైతులకు భరోసా ఇస్తామని అన్నారు. తడిసిన ధాన్యాన్ని పరిశీలించి సాధ్యమైనంత త్వరలో రైలుకు అన్ని విధాల ఆదుకుంటామని వెంటనే తడిసిన ధాన్యం కొనుగోలు చేసేందుకు వీలుగా మంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ లతో ఫోన్ లో మాట్లాడి సంఘటనసంత వివరించారు. వారు సానుకూలంగా స్పందించి మంత్రి గంగుల కమలాకర్ వెంటనే రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## రైతులకు అందుబాటులోనే వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు



**మల్యాల, ప్రభాత వార్త:** రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందుబాటులో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని మల్యాల జడ్పిటిసి కొండపలకల రామ్ మోహన్ రావు, మార్కెట్ కమిటిచైర్మన్ కోరండ్ల నరేందర్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్ అన్నారు. ఆదివారం మల్యాల మండలం ఒబులాపూర్, గొర్రెగుండం, రాంపూర్, పోతారం, రాజారం గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయా గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... రైతులను రాజు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు, ఉచిత విద్యుత్, రైతు భీమాతో పాటుగా కాళేశ్వరం జలాలను అందించి పండిన పంటలను అమ్మడానికి ఇబ్బందులు లేకుండా నేరుగా గ్రామాల్లోనే ఐకెపి మార్కెటింగ్ సింగిల్ విండో ల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు అండగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఐలనేని సాగర్ రావు, బోయినపల్లి మధుసూదన్ రావు, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, ఏఎంసి ఉపాధ్యక్షులు ఆసం శివ, సర్పంచులు బద్దం తిరుపతి రెడ్డి, సుంకె లచ్చన్న, ఎడిపల్లి సుగుణ అశోక్, పొన్నం సరోజ మల్లేశం, పోతారం ఎంపిటిసి కొల్లూరు గంగాధర్, గొర్రెగుండం ఉప సర్పంచ్ అన్నపు తిరుపతి, పోతారం నూకపల్లి సింగిల్ విండో సీఈవోలు కంఠం గంగాధర్, అనిల్ రెడ్డి పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌పై ఆరోపణలు చేయడం సరికాదు

**ఈటల రాజేంధర్ ఆత్మసాక్షిగా ప్రమాణం చేయాలి**

**మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బిఆర్ఎస్ రూ.20 కోట్లు ఇచ్చారనడాన్ని తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

**కాంగ్రెస్ ఎదగకుండా బిజెపి,బిఆర్ఎస్ చీకటి ఒప్పందం**



*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

కాంగ్రెస్‌పై ఆరోపణలు చేయడం ఎమ్మెల్యే ఈటెల రాజేంధర్‌కు సరికాదని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో ఆదివారం పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఈటెల రాజేంధర్ ఎటువంటి ఆధారాలు లేకుండా కాంగ్రెస్‌పై ఆరోపణలు చేసి,బట్ట కాల్చి మీద వేయడాన్ని తీవ్రంగా ఖండించారు.కాంగ్రెస్‌ను చీల్చే కుట్రతో రాష్ట్రంలో కెసిఆర్,కేంద్రంలో బిజెపి లబ్ధిపొందేందుకు చీకటి ఒప్పందం చేసుకున్నాయని విమర్శించారు.2020 -21 వరకు బిఆర్ఎస్,బిజెపి మిత్ర పక్షాలుగా ఉన్నది వాస్తవం కాదాఅని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీని నిలువరించేందుకు బిజెపిని విభేదిస్తున్నట్లు కొత్త నాటకానికి తెరలేపారని విమర్శించారు.కాళేశ్వరం ప్రాజెక్టు,మిషన్ భగీరథ,యాదాద్రి పవర్ ప్లాంట్‌ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని జాతీయ బ్యాంకులు,ఎల్ఐసి,పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్లు నుండి అప్పులు తీసుకున్నది నిజం కాదా అని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు పంపు సెట్లు ఎంతకు సప్లయ్ చేశారు.అంతర్జాతీయ మార్కెట్‌లో ధర ఎంత ఉంది అని ఎందుకు విచారణ చేయడం లేదని అన్నారు.2014 ఎన్నికల అఫిడవిట్‌లో సిఎం కెసిఆర్,మంత్రులు కెటిఆర్,హరీష్‌రావు,ఎంపి సంతోష్,ఎమ్మెల్సీ కవిత ఆస్తులు,అప్పులు ఎంత ప్రభుత్వం ఎంతో తెలంగాణ ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.బిజెపి బండి సంజయ్ ఇక కవిత జైలుకు పోతుంది అంటూ ప్రకటనలు చేస్తూ తెలంగాణ ప్రజలను ఎందుకు అయోమయానికి గురి చేస్తున్నారన్నారు.లిక్కర్ స్కాం టివి సీరియల్‌గా మారింది....

కవిత ఏజెంట్‌కు రూ.15 కోట్లు ఇచ్చానని సామాజిక మధ్యమంలో వచ్చింది వాస్తవమా కాదా అని సిబిఐ ఈడి ఎందుకు విచారణ చేయడం లేదని ప్రశ్నించారు.ఈటెల ఆత్మ సాక్షిగా ప్రమాణం చేయాలని డిమాండ్ చేశారు.రాజ్‌దీప్ సర్దేష్ రాయ్‌ను విచారిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు గిరి నాగభూషణం,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెపల్లి దుర్గయ్య,కమాటాల శ్రీనివాస్,పుప్పాల అశోక్,రాధా కిషన్,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుండా మధు,పట్టణ మైనార్టీ అధ్యక్షుడు నేహాల్,మహిపాల్ పాల్గొన్నారు.

# సోనియాగాంధీతోనే తెలంగాణ రాష్ట ఏర్పాటు...

**- నియోజకవర్గం పార్టీ ఇంచార్జి కేకే మహేందర్‌రెడ్డి**

**- కాంగ్రెస్‌లో చేరిన నాగంపేట బిఆర్ఎస్ నాయకులు**

*- గంభీరావుపేట, ప్రభాతవార్త :*

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీతోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ ఆదివారం గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం మొదట దళిత ముఖ్యమంత్రిని చేస్తానన్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటిరకు దళితున్ని ముఖ్యమంత్రిని చేయలేదని ఆరోపించారు. దళితబంధు పథకాన్ని రాష్టంలోని దళితులందరికీ అందించాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలో అమరులైన



కుటుంబాలకు ఉద్యోగ అవకాశం కల్పిస్తానన్న కేసీఆర్ ఇప్పటికీ ఏ ఒక్కరికి ఉద్యోగ అవకాశం కల్పించలేదని విమర్శించారు. గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ పుల్లూరి సంతోష్‌గౌడ్, కనకాల నాంపల్లి, బొంది నాగరాజు, ఉరది మహేష్, సంతోష్, జక్కుల దేవరాజు, నాగుల చందు, బిట్ల మురళి, కాతురి గిరీష్, మద్దుల ప్రవీణ్‌రెడ్డి, మంద సాయి, ఊరది చిన్న మహేష్, నాగరాజు, బిట్ల దేవేందర్, ఉరది సాయికృష్ణ, తదితరులు కేకే మహేందర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ హమీద్, నాయకులు గంగస్వామి, లచ్చయ్య, ఒరుగంటి నర్సింహులు, రామచంద్రారెడ్డి, విట్టల్‌గౌడ్, యాదుల్లా, పంతం సురేష్ పాల్గొన్నారు.

# కన్నుల పండువగా పెద్దమ్మపెద్దిరాజులకళ్యాణం...

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండలంలోని చిన్నలింగాపూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి జాతర మహోత్సవం కన్నుల పండువగా ఆదివారం జరిగింది. పూజారులు ఆలయం వద్ద హోమం నిర్వహించి, అమ్మవారి కళ్యాణం జరిపించారు. ఇందులో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ జాతర మహోత్సవానికి ఎంపీపీ పడగల మానస రాజు, ముదిరాజ్‌మహాసభ జిల్లా అధ్యక్షుడు కోడి అంతయ్య, ఫ్యాక్స్ చైర్మన్ కోడూరి భాస్కర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, జాగృతి మండల అధ్యక్షుడు కందుకూరి రామాగౌడ్‌లు హాజరై అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో మండల ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు కోడి అంతయ్య, పెద్దమ్మ తల్లి జాతర మహోత్సవానికి ఐదువేల రూపాయల



విరాళం సంఘం సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వచ్చిన అతిథులను ముదిరాజ్ సంఘం సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అవినాష్‌రెడ్డి, ఎంపిటిసి బైరినేని రాము, మాజీ ఏఎంసి డైరెక్టర్ రాజేశ్వరరావు, మాజీ ఎంపిటిసి శాగ దేవేందర్, ముదిరాజ్ సంఘం సభ్యులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ గద్దెను కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి

*ముస్తాబాద్, ప్రభాతవార్త :*



మండలంలోని పోతుగల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ జెండా గద్దెను కూల్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పోతుగల్ గ్రామంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు రేపాక బాలనర్సు, పార్టీ మండల అధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, సర్పంచ్ గౌతంరావు, జడ్పీటీసీ గుండం నర్సయ్య, అక్కరాజు శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకున్న ఎమ్మెల్సీ దయానందగుప్తా



*వేములవాడ, ప్రభాతవార్త :*

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని ఎమ్మెల్సీ దయానందగుప్తా ఆదివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. స్వామివారిని దరి ్శంచుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం గావించి శేషవస్త్రంతో సత్కరించారు. అనంతరం ఆలయ అధికారులు స్వామివారి ప్రసాదం చిత్రపటం అందజేశారు.

## వృద్ధాశ్రమంలో పండ్లను పంపిణీ చేసిన ఎంపీపీ పడగల మానస

*తంగళపల్లి, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని తంగళపల్లి మండల కేంద్రంలోని శ్రీనివాస చారిటబుల్ ట్రస్టు వృద్ధాశ్రమంలో ఎంపీపీ పడగల మానస ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లను ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పుణ్య దంపతులు నిండు, నూరెళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పడగల మానస రాజు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, ఎంపీటీసీ కోడి అంతయ్య, జాగృతి మండల అధ్యక్షుడు కందుకూరి రామాగౌడ్, హమీద్, విశ్వనాథుల రమేష్, కోడం సంధ్యారాణి, రోజా, భానుమూర్తి, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నకు బాసటగా ఉంటున్న రాష్ట్ర ప్రభుత్వం

## - ఎమ్మెల్యే దాసరి

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

రైతన్నకు బాసటగా ఉండి వారి అభివృద్ధి ఎలాంటి లోటు రాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలం పెగడపల్లి,కాల్వశ్రీరాంపూర్,వెన్నంపల్లి గ్రామాల్లో ఐకెపి,సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వద్ల కొనుగోలు కేంద్రాలను పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి కొనుగోలు సెంటర్లను ప్రారంభించారు. ముందుగా గ్రామాలకు వచ్చిన ఎమ్మెల్యే దాసరికి కేంద్రాల నిర్వాహకులు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకోవడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామ గ్రామాన వద్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని అమ్ముకోవాలని దళిరులను నమ్మి మోసపోవద్దన్నారు. కొనుగోలు కేంద్రాల్లో 40 కిలోలు 700 గ్రాములు తూకం వేయాలని ఎక్కువ వేస్తే రైతులు అడ్డుకోవాలన్నారు.



కొనుగోలు కేంద్రంలో వరి ధాన్యం పోసే రైతులకు సెంటర్ నిర్వాహకులు అన్ని ఏర్పాటు చేయాలన్నారు. రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చేటప్పుడు ధాన్యఆన్ని శుభ్రపరిచి తేమ శాతం వచ్చిన తర్వాత తీసుకురావాలన్నారు. వడ్లు కాంట అయిన తర్వాత రైతు పట్టా పాస్‌బుక్,బ్యాంక్ బుక్,ఆధార్ కార్డ్ తీసుకురావాలన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనెటి సంపత్, జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి,సింగిల్ విండో చైర్మన్లు చదువు రామచంద్రంరెడ్డి,గజవెల్లి పురుషోత్తం,సర్పంచ్లు ఆరెల్లి సుజత,ఆడెపు శ్రీదేవి,కాసం శ్రీనివాస్‌రెడ్డి,వైస్ ఎంపీపీ జూకంఇ శిరీష,మండల పార్టీ అధ్యక్షుడు గోడుగు రాజకొమురయ్య,ఎంపీటీసీలు సుముఖం నిర్మల,జట్టి దేవన్న,వయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను ప్రారభించిన సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

కాల్వశ్రీరాం పూర్‌మండలంలోని చిన్నరాతుపల్లి,మోట్లపల్లి,పెద్దరాతుపల్లి,గ్రామాల ల్లో కాల్వశ్రీరాంపూర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఆదివారం చైర్మన్ రామచంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు విషయంలో రాష్ట్ర రైతాంగం పై వివక్ష చూపిన తెలంగాణ రైతాంగం నష్టపోకుండా ఉండేందుకు ప్రభుత్వంపై వేలాది కోట్ల రూపాయల భారం పడుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి సేకరిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందన్నారు. ఎక్కడ లేని విధంగా రైతు సంక్షేమం కోసం రైతుబంధు రైతు బీమా అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. రైతులు తమ ధాన్యాన్ని ఆరబోసి శుభ్రపరచి కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని కోరారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని,కేంద్రాల్లోనే మద్దతు ధఱ లభిస్తుందని,కేంద్రాల్లో రైతులు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ కామిడి సంధ్య వెంకట్‌రెడ్డి,టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గొడుగు రాజకొమురయ్య,రైతుబంధు మండల చైర్మన్ నిదానపురం దేవయ్య, మాజీ



మార్కెట్ చైర్మన్ జిన్నా రామచంద్రారెడ్డి,సర్పంచులు దాసరి నవలోక,ఒరుగంటి కొమురయ్యగౌడ్,గోనే శ్యామ్,ఎంపీటీసీ బి.కౌసల్య శంకర్, డైరెక్టర్లు మస్కు శ్రీనివాస్,కేతిపెల్లి నరసింహారెడ్డి,మ్యాదరి సదయ్య,గాజనవేన సదయ్య, ముస్కు తిరుపతి,నాయకులు గొడుగు మల్లేష్,దాసరి నరేందర్,దాసరి విష్ణు,సీఈవో కొల్లేటి శ్రీనివాస్,సిబ్బంది శ్రవణ్,శ్రీనివాస్,ఎర్రబాటి రవి,అరెల్లి శ్రీనివాస్,ముస్కు రాజు,రత్నం,రైతులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి అపార నష్టం రైతుల కళలు కంటనీరు తెప్పించిన వడగళ్ల వాన

ఎలిగేడు,ప్రభాతవార్త :

గాలి వానతో శనివారం సాయంత్రం కురిసిన వడగండ్ల వానతో అరిగాలం కష్టపడి పండించిన పంటలకు తీవ్ర నష్టం జరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, జూలపల్లి ఎలిగేడు మండలాల్లో వరి మొక్కజొన్న పంటలు గాలివానకు వడ్లు రాలి మొక్కజొన్న విరిగి, కోతకు వచ్చే దశలో గాలివాన భీభత్సం రైతుల కళ్ళల్లో కంటనీరు తెప్పించాయి. ఎలిగేడు మండలంలో 5441 ఎకరాల వరి మొక్కజొన్న పంటలకు నష్టం జరిగిందని ప్రాథమికంగా అంచనా వేసినట్లు ఏవో ఉమాపతి తెలిపారు. చీమలపేట గ్రామంలో వ్యవసాయ అధికారి ప్రత్యూష వడగళ్ల వానతో నష్టపోయిన వరి పొలాలను పరిశీలించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఎలిగేడు జూలపల్లి మండలాల్లోని పలు గ్రామాల్లో పర్యటించి నష్టపోయిన పంటల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులు అధైర్య పడవద్దు అని ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు సుల్తాన్‌పూర్,లాలపల్లి గ్రామాల్లో పర్యటించి పంట



నష్టపోయిన వివరాలను అడిగి తెలుసుకుని ప్రభుత్వం ఒక ఎకరానికి 30,000 ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ తానుపర్తి స్రవంతి,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగా రేణుక రాజనరసయ్య,టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి,టిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యంతో బాలుడు మృతి

ఎలిగేడు,ప్రభాతవార్త :

ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యంగా నడపడంతో ట్రాక్టర్ కిందపడి జస్వంత్‌గౌడ్ అని బాలుడు మృతి చెందినట్లు జూలపల్లి ఎస్సై ఏ.వెంకటకృష్ణ తెలిపారు.కాచాపూర్ గ్రామానికి చెందిన బాలసాని జస్వంత్‌గౌడ్ 9 సంవత్సరాలు ఆదివారం కాచాపూర్ శివారులో ఉన్న చెరువు వద్ద స్నానానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఉత్తర సంజీవని ట్రాక్టర్ పై ఇంటికి వస్తున్న సమయంలో ట్రాక్టర్ డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడపడం వల్ల ట్రాక్టర్‌పై నుండి వెనుక టైర్ కింద పడి మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుని



తండ్రి బాలసాని రవీందర్‌గౌడ్ ఫిర్యాదు మేరకు ట్రాక్టర్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు.

## సుల్తాన్‌పూర్‌లో వైభవంగా పోచమ్మ బోనాలు

ఎలిగేడు,ప్రభాతవార్త :



గౌడ కులస్థుల ఆరాధ్య దైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ పోచమ్మ బోనిలను ఆదివారం ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. నెత్తి మీద బోనాలను ఎత్తుకొని బైండ్ల పూజారులు డప్పు చప్పుళ్ల మధ్య శివ భక్తుల పూనకాలతో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలోకి వెళ్లి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి నైవేద్యం పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు. పిల్లాపాపలను పంట పొలాలను చల్లగా ఇంటికి తల్లి అని మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో సుల్తాన్‌పూర్ సర్పంచి హర్సనపల్లి వెంకటేశ్వరరావు,ఉపసర్పంచ్ హరీష్‌గౌడ్,గౌడ సంఘం ప్రెసిడెంట్ పల్లె వీరస్వామిగౌడ్,ఉపాధ్యక్షుడు ఆకుల తిరుపతిగౌడ్,ఆకుల కనకయ్యగౌడ్,దేవయ్యగౌడ్, గౌడ సంఘం నాయకులు,మహిళలు పాల్గొన్నారు.

## గల్ఫ్‌లో ఆగిన గుండె..

### -బాధిత కుటుంబాన్ని అదుకోవాలని స్థానికుల వేడుకోలు

కోనరావుపేట,ప్రభాతవార్త



బతుకు దెరువు కోసం గల్ఫ్ దేశంకు వలస వెళ్లిన వ్యక్తి గుండె ఆగింది. కోనరావుపేట మండలం నాగారం గ్రామానికి చెందిన కీసరి వెంకటేష్(49)అనే వలస జీవి దుబాయిలో శనివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వెంకటేష్ గత 24 ఏళ్లుగా దుబాయికి వెళ్లుతున్నాడు. ఈ క్రమంలో తనకు గుండె పోటు రావడంతో సర్జరీ చేశారు. కాగా కుటుంబతోనే దుబాయిలో ఉన్న వెంకటేష్ కంపెనీలో జాబ్ చేస్తుండగా, కూతురు కూడా ఉద్యోగం చేస్తుంది. రంజాన్ సందర్భంగా వెంకటేష్ రాత్రి పూట ఈతకు వెళ్లడంతో ఛాతీలో నొప్పి వస్తుందని పక్కనే ఉన్న కూతురుకు చెప్పడంతో హాస్పిటల్‌కు తీసుకపోతుండగా మార్గమధ్యలోనే మృతి చెందాడు. కాగా వెంకటేష్ భార్య లావణ్య గ్రామంలో పెద్దమ్మ పండుగా ఉందని కొద్ది రోజుల క్రితం స్వగ్రామనికి వచ్చింది. భర్త మరణవార్త వినడంతో లావణ్య బోరున విలపించింది. మృతినికి భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. కాగా వెంకటేష్ మృతదేహాన్ని స్వగ్రామానికి తీసువచ్చేలా కృషి చేయాలని, అదేవిధంగా ఆ కుటుంబాన్ని అదుకోవాలని సర్పంచ్ బాస లావణ్య, బీజేపీ జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్‌రావు కోరారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈటెల రాజేందర్ దిష్టిబొమ్మ దగ్ధం

ముస్తాబాద్, ప్రభాతవార్త :



పట్టణ కేంద్రంలో రాజీవ్‌గాంధీ విగ్రహ కూడలి వద్ద పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్ళ విజయ్ రెడ్డి ఆధ్వర్యంలో ఈటెల దిష్టిబొమ్మను దగ్దం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వంపై ఏ ప్రతిపక్ష నాయకుడు నోరు మెదపనినాడు మొట్టమొదటగా ప్రజల సమస్యలపై కాళేశ్వరం కమీషన్లపై మీడియా సాక్షిగా గొంతెత్తి నిలదీసిన వ్యక్తి పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అని అన్నారు. అలాంటి రేవంత్‌రెడ్డికి కేసీఆర్ ఇరవై అయిదు కోట్ల రూపాయలు ఇచ్చాడని ఈటెల రాజేందర్ ఆరోపణలు చేయడం సిగ్గుచేటని అన్నారు. అందుకు నిరసనగా ఈటెల రాజేందర్ దిష్టిబొమ్మను యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో దహనం చేశామని ఇప్పటికైనా తక్షణమే ఆటెల రాజేందర్ తాను చేసిన ఆరోపణలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# కేబుల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి

**- మంత్రి గంగుల కమలాకర్**

**కరీంనగర్ ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లాకు తలమాణికంగా నిర్మిస్తున్న కేబుల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు, జంక్షన్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ఆదివారం కరీంనగర్‌లోని కేబుల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులను, తెలంగాణ చౌక్ జంక్షన్ నిర్మాణ పనులను నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో కలిసి మంత్రి గంగుల కమలాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. చారిత్రక నేపథ్యంలో ఉన్న కరీంనగర్ జిల్లా ప్రగతిని అంతకంతకు పెంచుతూ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పర్యాటక రంగాన్ని ఆకర్షిస్తున్నామన్నారు. కేబుల్ బ్రిడ్జి పనులలో అధికారులు వేగం పెంచాలి అని సూచించారు. డైనమిక్ లైట్ల పనులు, అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులు చివరిదశలో ఉన్నాయని తెలిపారు. జంక్షన్ల నిర్మాణంలో వేగం పెంచాలని అన్నారు. గడిచిన ఐదేళ్లలో కరీంనగర్ రూపురేఖలు చాలా మేరకు మారిపోయాయని అన్నారు. ఇప్పటికే కమాన్





చౌరస్తా, ఆర్టీసీ బస్టాండ్ జంక్షన్, కోర్టు జంక్షన్లను సుందరీకరించగా తాజాగా 6.5కోట్లతో నగరంలోని ప్రధాన జంక్షన్లను సుందరీకరించేందుకు స్మార్ట్ సిటీలో ప్రణాళిక రూపొందించమన్నారు. నగరంలోని ప్రధాన రహదారుల్లో ఉన్న 13 జంక్షన్లను చారిత్రక, ఆధాత్మిక, ధార్మిక ఘట్టాలతో కూడిన విగ్రహాలతో పాటు ఆకట్టుకునే రీతిలో వివిధ ఆకృతులతో జంక్షన్లను సుందరీకరించేందుకు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. తెలంగాణ చౌక్‌లో ఇందిరాగాంధీ విగ్రహం ఐలాండ్‌ను అందంగా తీర్చిదిద్దమన్నామనీ అన్నారు. కరీంనగర్‌కు ముఖద్వారంగా నిలిచే అల్గునూర్ జంక్షన్, బద్దలం ఎల్లారెడ్డి జంక్షన్ విస్తరించి సుందరీకరణ పనులు చేపడతమన్నారు. కార్ఖానగడ్డ నాకా చౌరస్తాలోని జంక్షన్‌ను కుదించి మరింత అందంగా తీర్చి దిద్దుతున్నామని తెలిపారు. కేబుల్ బ్రిడ్జికి ఇరువైపులా మహాభారతం వంటి చారిత్రక నేపథ్యంతో కూడిన విగ్రహాలతో జంక్షన్లను తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ డీఈ మసూద్, ఆర్ అండ్ బి ఏఈ రాజశేఖర్, కార్పొరేటర్లు వాల రమణరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవెని మధు తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపరిహారం అందించడానికి కృషి

**- రైతులు అధైర్య పడవద్దు - రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది**

**- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** వడగళ్ల వానతో నష్టపోయిన రైతలకు పంట నష్టపరిహారం అందించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.అకాల వడగండ్ల వానలతో జగిత్యాల రూరల్ మండల లక్ష్మీపూర్ గ్రామంలో దెబ్బతిన్న మామిడి,నువ్వు పంటలను పరిశీలించిన మంత్రి కొప్పుల ఈశ్వర్,ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్,సర్పంచ్ చెరుకు జాన్,ఆత్మ చైర్మన్ రాజిరెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు సత్తిరెడ్డి,లక్ష్మణ్,స్థానిక నేతలతో కలిసి పంటలను పరిశీలించారు.ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ దెబ్బతిన్న పంటలను పరిశీలించి నష్టపరిహారాన్ని అందించాలని ఈ సందర్భంగా మంత్రి వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని కోరారు.జిల్లా వ్యవసాయ శాఖ అధికారులకు రైతులకు ఇబ్బంది లేకుండా ఆదుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఆత్మకు ఆసరా పింఛన్

**- చనిపోయిన వృద్ధునికి 15 నెలలుగా పింఛన్**

**- పెండ్లిలు అయినా వారికి ఒంటరి మహిళలకు పింఛన్**

**- అర్హులకు మొండిచెయ్యి ఇస్తున్న అధికారులు**

**- నిజామాబాద్‌లో పింఛన్ల లీలలు**

**- విచారణ చేపడితే మరిన్ని అక్రమాలు వెలుగులోకి**

**కోనరావుపేట,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆసరా పథకం అనర్హులకు వరంగా పరిణమించింది. అధికారుల నిర్లక్ష్యానికి ఆసరా పథకం కాస్త నీరుగారిపోతుంది. అర్హులకు అధుకునేందుకు ఆసరా పథకం ద్వారా ప్రతి నెల వృద్ధాప్య, ఒంటరి మహిళ,వితంతువు, గీతా కార్మికులు, చేనేత కార్మికులు, దివ్యాంగుల పింఛన్లను అందజేస్తుంది. కాగా ఇందులో అనర్హులకు పింఛన్లు మంజూరు చేసి, ప్రభుత్వ ఖాజానాకు గండికోడుతున్నారు. అధికారులు మరో అడుగు ముందుకు వేసి ఏకంగా ఆత్మకు సైతం 15 నెలలుగా పింఛన్ డబ్బులు తన ఖాతాలో జమా చేస్తున్నారు.అర్హులై ఉండి ఆసరా పింఛన్ కోసం ఆఫీస్ చుట్టూ ప్రదిక్షిణలు చేసిన పింఛన్ మంజూరు చేయని అధికారులు మాత్రం చనిపోయిన వారికి సైతం పింఛన్ డబ్బులు జమా చేస్తున్నారు. అంతేకాకుండా పెండ్లిలు చేసుకోని పిల్లలు ఉండి, కేసీఆర్ కిట్టు పొందడమే కాకుండా కళ్యాణ లక్ష్మి పథకం పొందిన వారికి సైతం ఒంటరి మహిళల పింఛన్‌లు అందజేసిన ఘటన కోనరావుపేట మండలం నిజామాబాద్‌లో నెలకొంది. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి 2021 నవంబర్ 6న మృతి చెందాడు. కానీ అధికారులు పింఛన్ తొలగించకుండా గత 15 నెలలుగా ప్రతి నెల రూ.2016లు పింఛన్ డబ్బులు మాత్రం మృతి చెందిన వ్యక్తి ఖాతాలో జమా చేస్తున్నారు.2014 ఫిబ్రవరి తర్వాత పీఎఫ్ ఉన్న బీడి కార్మికులకు పింఛన్ కూడా మంజూరు చేస్తున్నారు కానీ, పెండింగ్‌లో ఉన్న మిగితా దరఖాస్తులకు మాత్రం మోక్షం కలుగుతలేదు. పెండ్లిలు చేసుకోని అత్తవారింటికి వెళ్లి, పిల్లలు ఉన్నవారికి సైతం ఒంటరి మహిళల పింఛన్లు మంజూరు చేస్తున్నారు. ఇదంతా కేవలం నిజామాబాద్ గ్రామంలోనే చోటుచేసుకుంది. జిల్లా ఉన్నతాధికారులు గ్రామంలో సమగ్ర విచారణ చేపడితే మరిన్ని అక్రమాలు వెలుగులోకి వస్తాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. కేవలం పైసలు ఇస్తేనే పింఛన్ మంజూరు చేస్తున్నారని, అర్హత ఉన్నవారు పైసలు ముట్టజెప్పకపోతే దరఖాస్తులు చెత్త బుట్టలోకి వెళ్లతున్నాయనే ఆరోపణలు మెండుగా వినిపిస్తున్నాయి. ఇప్పటికే నిజామాబాద్ గ్రామానికి చెందిన గుండ తిరుపతి గౌడ్ తన తండ్రి 2021 ఆగస్ట్ 7న మృతి చెందగా, తన లక్ష్మికి వితంతువు పింఛన్ మంజూరు చేయాలని అధికారుల చుట్టూ తిరిగిన ఫలితం లేకుండా పోయింది. సైట్ ఓపెన్ అయిత లేదని, సాకులు చెబుతూ వచ్చారు. దీంతో తమ గ్రామంలో ఎంతమందికి ఆసరా పింఛన్‌లు వస్తున్నాయని సమాచార శాఖ ద్వారా వివరాలు కోరడంతో పింఛన్‌ల లీలలు బయట పడ్డాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, విచారణ చేపట్టి, తన తల్లికి వితంతువు పింఛన్ మంజూరు చేయాలని కోరుతున్నారు.

**అర్హులకు మాత్రం ఆసరా పింఛన్‌లు.. రామకృష్ణ, ఎంపీడీవో కోనరావుపేట**

ఆసరా పింఛన్‌లు కేవలం అర్హులకు మాత్రమే అందజేస్తున్నాం. ప్రతి నెల మరణ వివరాలను సేకరించి, పింఛన్‌లను తొలగించడం జరుగుతుంది. కొత్త వారి పేర్లు నమోదు చేసుకునేందుకు సైట్ ఓపెన్ అవుతాలేదు. సైట్ ఓపెన్ కావడంతో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులందరికి పింఛన్ మంజూరు చేస్తాం.చనిపోయిన వారి ఖాతాలో పింఛన్ డబ్బులు జమా అయితే వాటిని తీసేందుకు వీలు లేదు.ఆ పింఛన్ డబ్బులన్నీ రికవరీ చేస్తాం. కార్యదర్శితో పక్కా సమాచారం తీసుకోని అనర్హలకు పింఛన్‌లు తొలగిస్తాం.



# నృసింహాలయాన్ని దర్శించుకున్న కరీంనగర్ జిల్లా కలెక్టర్



**ధర్మపురి, ప్రభాతవార్త :** ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆర్.వి.కన్నన్ కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం దర్శించుకున్నారు. జిల్లా కలెక్టర్ దేవాలయానికి చేరుకోగానే అర్చకులు, సిబ్బంది కలెక్టర్ దంపతులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలోని అన్ని ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి శేషవస్త్రం అందించారు. అనంతరం స్వామివారి చిత్రపటం ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న, దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యులు, అర్చకులు, వేద పండితులు పాల్గొన్నారు.

# అకాల వర్షం... అపార నష్టం

**- ఈదురు గాలులకు నేలకొరిగిన పంటలు, చెట్లు - పాక్షికంగా ధ్వంసమైన ఇండ్లు**



**హుజూరాబాద్, ప్రభాతవార్త :** ఈదురుగాలులతో కూడిన అకాల వర్షం అన్నదాతలకు అపార నష్టాన్ని మిగిల్చాయి. ఆరుగాలం కష్టం చేసి పంటలను పండించిన రైతులకు శనివారం రాత్రి కురిసిన అకాల వర్షం వల్ల నష్టం వాటిల్లింది. శనివారం సాయంత్రం హుజూబాద్ మండలంతో పాటు నియోజకవర్గంలోని జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం వల్ల వరి, మొక్కజొన్న పంటలను నేలకొరగడంతో పాటు మామిడి కాయలు నేలరాలాయి. అలాగే హుజూరాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో ఇండ్లు పాక్షికంగా ధ్వంసం అయ్యాయి. ఈదురుగాలులు అధికంగా రావడంతో వృక్షాలు నేలకొరిగాయి. కొన్ని చోట్ల కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్ద అయ్యింది. నేలవాలిన వరి పంటను బిజెపి నాయకులు పరిశీలించారు. వరి పంట క్షేత్రాలను పరిశీలించిన వారిలో బిజెపి పట్టణ అధ్యక్షుడు గంగిశెట్టి రాజు, నల్ల సుమన్, తూముల శ్రీనివాస్, పోతుల సంజీవ్, చంద్రగిరి కుమార్, కందుల సందీప్, రాజు, నల్ల అజయ్, వేణు, అంజి, అంకతి వాసు, బొరగాల సారయ్య తదితరులు ఉన్నారు.

**సైదాపూర్‌లో..:** శనివారం రాత్రి కురిసిన అకాల వర్షానికి మండలంలోని వివిధ గ్రామాల్లో పంటలు నేల వాలాయి. పలు చోట్ల చెట్లు నేలకొరిగాయి. మొక్కజొన్న, వరి పైరులు నేల వాలి వర్షం నీటితో పూర్తి తడిసి ముద్దయ్యాయి. అలాగే కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం వర్షం నీటితో తడిసిపోయాయి. హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ ఎమ్మెల్యే సతీష్‌కుమార్ అదేశాల మేరకు స్థానిక బిఆర్ఎస్ నేతలు మండలంలోని సైదాపూర్, సోమారం, ఘణపూర్, రాయికల్, బొమ్మకల్‌తో పాటు పలు గ్రామాలను సందర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో తడిసిన వడ్లను వారు పరిశీలించారు. అకాల భారీ వర్షానికి సైదాపూర్‌కు చెందిన గూళ్ళ మణమ్మ మామిడి తోటలోని మామిడి కాయలు నేల రాలి సుమారు రెండు లక్షల ఆస్తి నష్టం వాటిల్లినట్లు వారు తెలిపారు. అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతుల వివరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు. తడిసిన వడ్లను కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే మండలంలోని ఎలాబోతారం గ్రామంలో చెట్టు కూలి పక్కనే ఉన్న హార్వెస్టర్‌పై పడడంతో హార్వెస్టర్ పాక్షికంగా ధ్వంసం అయ్యింది. అలాగే మండలంలోని ఎలాబోతారం గ్రామంలోని నేల వాలిన పంటలను, కూలిన ఇండ్లను తహశీల్దార్ బావుసింగ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపిపి శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు చందా శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం ప్రధాన కార్యదర్శి కాయిత రాములు, సింగిల్ విండో చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి, బిల్ల వెంకట్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య, అగ్రికల్చర్ అధికారి వైదేహి, హుజూరాబాద్ డివిజన్ హార్టికల్చర్ అధికారి మంజువాణి, ఎఈవో వంశీ తదితరులు పాల్గొన్నారు.



